కలరు కుంకము

పరిస్వతి:—అక్కయ్యగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ —తాన్తా! ఏమంటావురా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. నగర్ స్వామిశెట్టిగారిఅంగడిలో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆకళ!

పరిస్వతి —ఆ అడ్రసు నాకుకూడ చెప్పుమా కొప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

316234

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 19-1-1945 No, 257

మాండలే వైపు మిత్ర పురోగమనం

మిత్రబలాలు సాడాంగ్ చేరినయి

క్యాండి, జనవరి 17 : 14 వ సేన దళాలు స్వేబోకు తూర్పుగా ఐరావతి తూర్పొడ్డున వ్యవహరిస్తున్నాయని నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుటవల్ల మాండలేకు ఆపద మరింత ఎక్కువైందని అనవచ్చు. మాండలేవైపు దాడి సాగిస్తున్న 14 వ సేన అగ్రదళాలు స్వేబో మాండలే ప్రధానరహదారిమీద మాండలేకు 88 మైళ్లలో గల సాడాంగు అనస్థలం చేరాయి. ఇంత వరకు శత్రు ప్రతిఘటన అల్పంగానే ఉంటూ వచ్చింది.

లె॥ జనరలు సర్ ఫిలిప్ క్రిస్టిసన్ గారి 15 వ భారతీయ డివిజను శత్రువు ఏమరుపాటుగా నుండినపుడు మెబాన్ పెన్నంలోతో దిగిందని తెలుపబడుతోంది. ఇచ్చట శత్రు ప్రతిఘటన ఎక్కువగా నున్నప్పటికిని మిత్రబలాలు ముందుకు నడుస్తున్నయి.

కలడాన్ లోయలో పశ్చిమాభిముఖ బలాలు దక్షిణగా పురోగమిస్తున్నవి. శత్రు ప్రతిఘటన యిక్కడ బలముగానే ఉంది మనస్థావరాలపైకి శత్రుసైకులు విశేషంగా ఫిరంగులు ప్రేలుస్తున్నారు

విమానాశ్రయం ఆక్రమణ

మొనీవాకు ఉత్తరాన 5 మైళ్లలో ఆలాన్ పట్టణానికి ఒక పెద్ద విమాన స్థావరాన్ని 14 వ పంజాబుదళం పట్టుకొన్నది శత్రుబలాలు ఎట్టి ప్రతిఘటన నొసగకయే ఆ విమాన స్థావరమునుంచి ఉపసంహరించాయి ఆలన్ పట్టణంలోను, విమాన స్థావరం వద్దను శత్రువు మంచి రక్షణల నిర్మించియుండెను. కాని మిత్రబలాలు సమీపించగనే శత్రుబలాలు ఆ స్థలాలను తొందరగా ఖాళీచేసి వెళ్లాయి. (అ. ప్రె)

పంజాబు రాజకీయములు

లీగు-ప్రధాని రాజీకి ప్రయత్నములు

(స్వకీయ విలేఖరి)

లాహోరు, జనవరి 15: కొన్నాళ్ళ క్రిందట యిచ్చటికి వచ్చిన ఇండియా ప్రభుత్వ వాణిజ్యశాఖసభ్యుడు సర్ అజీజుల్ హక్ గారు ప్రధాని ఖిజర్ హయత్ ఖానుగారితో దీర్ఘముగా సంభాషించిరి. సంభాషణల స్వరూపస్వభావములు తెలియక పోయినను ముస్లింలీగువారికిని, ప్రధాని ఖిజర్ హయత్ ఖానుగారికిని రాజీ కుదుర్చుటకు ఆయన వచ్చెనని తెలియుచున్నది. సర్ చోటూరామ్ మరణించుటచే, యిట్టి ప్రయత్నమునకు పరిస్థితులు అనుకూలముగా నున్నట్లు భావింపబడుచున్నది.

పంజాబు పబ్లిక్ సర్వీస్ కమిషను సభ్యుడగు నవాబ్ ముజఫర్ ఖాన్‌గారును, కొంతమంది స్థానిక ముస్లిమ్ పత్రికల సంపాదకులును గూడ లీగు-పంజాబు ప్రధానుల మధ్య రాజీ కుదుర్చుటకు ప్రయత్నించిరని తెలియుచున్నది. పత్రికలలో ప్రచారముచేసి, లీగుకును యూనియనిస్టు పార్టీకిని మరల సఖ్యత కలుగుట కనువగు వాతావరణమును కల్పింపవలసినదని పత్రికా సంపాదకులు కోరబడిరని చెప్పుచున్నారు. పంజాబు ప్రధాని యిప్పుడు మంత్రివర్గములోనున్న ముస్లిం మంత్రులను తొలగించి వారిస్థానే లీగువారు నియోజించినవారిని నియమించట్టయినను, పంజాబుప్రధాని పంజాబు లీగు పార్టీ ప్రమాణపత్రమును అంగీకరించినట్టయినను, ఆయనతో రాజీపడుటకు పంజాబు ఎసెంబ్లీలోని పార్టీ సంసిద్ధముగా నున్నదని నమ్మకమైన తావుండ తెలియవచ్చుచున్నది. ఈ సూచన లీగువారి విధానమునకు అనుగుణముగా లేదని మాత్రము చెప్పవలసియున్నది. లీగువారి విధానము సింధు వ్యవహారములలో స్పష్టమయ్యెను. అచ్చట, మీర్ గులామ్ హుస్సేన్ గారు తమతోడి మంత్రుల నెందరినో స్వాతంత్ర్యమును జిన్నాగారి కొసంగియుండికి.

కీ॥ శే॥ చోటూరామ్ స్థానే క్రొత్తగారిని నియమించు విషయమును పంజాబు ప్రధాని శ్రద్ధగా ఆలోచించుచున్నాడు. ప్రధాని హిందూ-జాట్ కర్షకపక్షమునకు చెందిన యతని మంత్రిగా నియమించు అవకాశము కలదు అన్యులకు అవకాశములేదు. ఎంగ్లిష్ వనగా, అన్యుని నియమించిన యెడల యూనియనిస్టు పార్టీ విచ్ఛిన్నమగును ఇదొక విషయమై రాబోవు వారి ప్రారంభమున నిర్ణయము జరుగునని అనుకొనుచున్నారు.

మృతసేనానులు ఈసిక్ హోవర్, మాంట్గమరీ

లూజాన్‌లో అమెరికన్ల పురోగమనం

నెగ్రాస్‌దీవి దక్షిణాన మిత్రనావల ముట్టా

లూజాన్, జనవరి 17: జనరలు మెకార్థరు ప్రధాన కార్యాలయ ప్రకటన యీలా చెబుతోంది:

లూజాన్‌లో ఎడమపార్శ్వమున అమెరికనుల పురోగమనం సాగుతోంది. పహరాసైకులు పాంగోరుదియో ప్రవేశించాయి. కబూరాన్ కొండలకు తూర్పున కూడా గస్తీసైనికులు వ్యవహరిస్తున్నారు.

లూజాన్‌లో జపాను విమాన బలం చాలావరకు చికుకగొట్టబడింది ఉన్నత అమెరికన్ వైమానికోద్యోగి యీవాళ చెప్పాడు. జపానుకు విమానాల పెట్రోలు తక్కువగా నుందనీ విమానాలసంఖ్య కూడా స్వల్పంగానే ఉందనీ అతడన్నాడు

లూజాను పశ్చిమదిశన అమెరికనులు 17 మైళ్ల దూరానికి ఆర్మోనాస్ నుంచి డాసోల్ అఘాతంగరసు మందుకు వెళ్లారని జనరలు మెకార్థరు ప్రకటన చెబుతోంది.

సుమారు 50 మిత్ర రవానా నావలు క్రూయిజర్లు డిస్ట్రాయర్ల రక్షణతో ఫిలిప్పీన్సులో తేటి పశ్చిమ నెగ్రాస్ దీవి దక్షిణంగా కన్పించెనని టోకియో రేడియో చెప్పింది. వాటిమీద జపాను విమానాలు బాంబులు వేసినట్లు మాత్రం ఆ రేడియో తెలిపిదిగాని వాటికిఏపాటినష్టం భవించిందిచెప్పలేదు

గ్రీస్‌లో బ్రిటను వైఖరి

కామన్సులో ఈడెన్‌పై ప్రశ్నల వర్షము

లండన్, జన 17:

గ్రీసునుగురించి నేడు కామన్సుసభలో విదేశాంగమంత్రి ఈడెనును తమవిధిలో అడిగారు. ఆటికా చెంపనున్న ఎలాస్ దళము లనిమీద బ్రిటిషు పటాలములు నింకా ప్రయోగిస్తారా అని జాన్ స్ట్రాస్ అడిగితే ఎలాస్‌వారికి జనరల్ స్కోబికి సంధి కుదిరింది కనుక ఇక అలాంటి అవసరం ఉండదని ఈడెన్ అన్నాడు.

కాని జనరల్ ప్లాస్టిరాస్ ఎలాస్ వారిని నిర్మూలిస్తాన టున్నాడు, బ్రిటిషువారందుకు తోడ్పడుమని హామీ ఇవ్వవలసిందిగా స్ట్రాస్ అడిగాడు. లేపు ప్రధాన మంత్రి ప్రకటన చెలువడేవరకు వేచిఉండటం మంచిదని ఈడెను సూచించాడు.

గ్రీసులో ఎలాస్‌వారిని నాశనం చేయడమే జనరల్ ప్లాస్టిరాస్ ఉద్దేశమైతే బ్రిటిషువారి సాయం ఉండబోదని జనరల్ ప్లాస్టిరాసుకు విప్పష్టంగా తెలుపుతారా? అని షిన్వెల్ గారు అడుగదలచిన ప్రశ్నపై లేపు ప్రధానమంత్రి సమగ్రమైన ఒక ప్రకటన చేస్తారని దానికి వేచిఉండవలసిందని కూడ ఈడెన్ చెప్పాడు.

ఈ విషయమై ప్రభుత్వంవారు తమ విధానాన్ని స్పష్టంగ తెలుపకపోతే ప్రభుత్వానికీ, ఈడెనుకీ ప్రతిపక్షంవారి వైరం తప్పదని గ్రహించ డి అని షిన్వెల్ చెప్పగా మా ఉద్దేశం స్పష్టంగా చెప్పాం. అది మారదు మారలేదు మారబోదు షిన్వెల్‌గారు లేమన్నా పరేసని ఈడెన్ బదులు చెప్పాడు.

రీజెంటు సమస్య

గ్రీసులో రీజంటు నియామక సందర్భంలో గ్రీసు రాజుపుగాని, రీజంటుకుగాని జనరల్ ప్లాస్టిరాసుకుగాని బ్రిటిషు ప్రభుత్వం ఏమైనా హామీ చెప్పారా? ఒప్పందం చేశారా అని స్ట్రాస్ ప్రశ్నించాడు.

ఈడెనుగారు ప్రత్యుత్తరమిస్తు ఏదెన్సులోను ఇక్కడా అలాటి పుకార్లేవో పుట్టినవి. అవి పురస్కరించుకునే ఇలా ప్రశ్నించి ఉంటారు. ఆ వార్తలు నిజములావు అన్నారు. రీజంటుకు సంపూర్ణాధికారం ఉండాలని గ్రీసు రాజుతో సేనూ ప్రధాన మంత్రిచెప్పారు. గ్రీసులో సంఘర్షం వేగిరమే నివారించడానికి రీజంటుకు సంపూర్ణంగా తోడ్పడతామనిన్నీ రీజంటుతో చెప్పాము ఇంతకు మించి మేము ఎలాటి హామీలు చెప్పలేదన్నాడు.

ఎలాటి పాత్రికము ఉండదు, సమయం చూచి వైరులపై కనీ తీర్చుకోమనీ ప్రభుత్వంవారు వాగ్దానం చేసియున్నారుగదా! రీజంటుకు సంపూర్ణాధికారం ఇస్తే ఈ వాగ్దానం మాట ఏమి? ఎలాస్ ప్రతినిధులను క్రూరంగా చూస్తారని రీజంటూ, ప్లాస్టిరాస్ మాటలవల్ల తెలుస్తున్నదని గలాచర్ అన్నాడు.

రీజంటుగా ఉండటానికి ఆర్చి బిషపే సర్వవిధాలా తగిన వాడనుకున్నాము. ఎలాస్‌వారు అలాగే శిఫారసు చేశారు అని ఈడెనుగారు బదులు చెప్పారు.

గ్రీస్ ట్రేడ్ యూనియను లీడర్ల రాయబారం

గ్రీసు ట్రేడ్ యూనియన్ లీడర్లను గురించి మిస్ వార్డు అడిగింది. గ్రీసులోని బ్రిటిషు రాయబారిని చూచినటువంటి గ్రీసు ట్రేడ్‌యూనియను నాయకులు యథావిధిగా ఎన్నుకోబడినట్లు చెప్పారు. అంతకు మించి నేను చెప్పెదిలేదని ఈడెన్ అన్నాడు. వాళ్ళరాజీయితీ విషయం న్యాయంగా చెప్పటం కష్టం-సంవత్సరాలు తరబడి ట్రేడు యూనియనులు రద్దు చేసిన దేశంలో సందర్భాలు సరిగా గ్రహించుట కష్టమని కూడా ఈడెన్ చెప్పాడు.

అలాఅయితే బ్రిటిషు రేడియోలో ఈ నాయకులు నిజమైన నాయకులని, 170 వేలమంది గ్రీకు కార్మికులకు ప్రతినిధులనీ ఎలా చెప్పారు. నిజానికి వీళ్ళు ఎవరి ప్రతినిధులూ కారని షిన్వెల్ అన్నాడు

మీ కేసో తెలిసిందని గట్టిగా చెబుతున్నారు. మీ కెలా తెలుసో తెలియదు. ఇప్పటి అసాధారణ పరిస్థితులలో నిజానిజాలు తేల్చటానికి వీలైనంతవరకు తేల్చిన వార్తనే బి. బి. సి. లో చెప్పారు అని ఈడెను బదులు చెప్పాడు.

వాళ్ళల్లో ఒకడు జర్మనులహయాంలో కుమ్మకైనవాడని తెలుసా అని సెయ్మూర్ కాక్స్ ప్రశ్నించాడు.

అందరూ తోక్ర తెలుసుకోలేను ఇతనజాయిషీ కాక్స్‌కు తెలియటం హర్షించదగినది అని ఈడెను చెప్పాడు.

బ్రిటిషు ప్రభుత్వానికి గ్రీసు విషయం ఇంత స్వల్పంగా తెలియటం శోచనీయమని స్ట్రాస్ అన్నాడు.

ఈ విషయాల్లో నిర్మమకారంగా ఉండటం కష్టం. స్ట్రాస్ గారు ఇతరులకి అంత దృష్టాంతంగలేరని ఈడెన్ సమాధానం చెప్పాడు.

ఫ్రెంచిసేన అవసరాలు తీర్చేవరకు గ్రీకు సేనకు ఆయుధాలు పంపవద్దని ఒక సభ్యుడడిగా ఉభయులకూ పంపుతూ ఉంటామని ఈడెన్ చెప్పాడు.

గ్రీసు వారితో యుద్ధం మానరాదా?

ఎలాస్ వారితో యుద్ధంమానేసి జర్మన్లతో బ్రిటిషుసేనలు యుద్ధంచేయటం మంచిదికాదా అని షిన్వెల్ అన్నాడు.

సంధికుదిరినందుకు సంతోషిస్తామని ఈడెన్ చెప్పాడు.

పశ్చిమరంగంలో రుడ్‌వెడ్ మట్టడిస్తుంటే బ్రిటిషుప్రభుత్వం గ్రీసులో నిమగ్నం కాలేదా అని గలాచర్ అడిగాడు. జవాబులేదు.

(2 వ పేజీ చూడుడు)

పోలిష్ రాజధాని వార్సావై రష్యన్ పతాకం

సైలీషియా సరిహద్దులో రష్యనుల విజృంభణ

బయకంపితులై జర్మన్ సేనల పలాయనం:

మాస్కో, జనవరి 17 : పోలెండు రాజధాని వార్సానగరాన్ని రష్యన్ సేనలు వశపరుచుకున్నవని మార్షల్ స్టాలిన్ ప్రకటన తెలియజేస్తున్నది.

"ప్రథమ వైట్ రష్యను రంగములో సోవియెట్ సేనలు వార్సానగరానికి పశ్చిమంగా మెరుపు మెరసినట్లుగా విజృంభించి జిర్నోవ్ అనే పట్టణాన్ని సైతం పట్టుకున్నవి. ఈ బలాలు సాబాక్‌జ్యాకు పోయే గస్తాను నరికివేసి వార్సాకు ఉత్తరంగా విస్తులానదిని ఒక్కుమ్మడిగా దాటినవి. పశ్చిమ ఎదిశనవున్న జర్మను సేనలతో వార్సానగరాన్ని వేరుచేసి పశ్చిమ, దక్షిణ దిశలనుంచి ఒకేసారి విజృంభించి పోలిష్ రాజధానిని రష్యనులు 17-వ తేదిన స్వాధీనపరుచుకున్నారు.'' అని స్టాలిన్ ప్రకటించాడు.

నారూపడమటి ఒడ్డున కొత్త విజృంభణ

నారూనది పడమటి ఒడ్డున రష్యన్ సేనలు కొత్త విజృంభణను ప్రారంభించినట్లు స్టాలిన్ చేసిన మరొక ప్రకటన తెలియజేస్తున్నది. 12 మైళ్ల నిడివిగల రంగంలో సోవియట్ సేనలు 25 మైళ్లవరకు పురోగమించినవి.

క్రాకోపట్టణంకూడా వశపడింది

సోవియెట్ సేనలు క్రాకోపట్టణాన్నికూడా పట్టుకున్నవని లుబ్లిన్ రేడియో ఈ రాత్రి ప్రకటించింది. జ్టోపోనా, రోడామ్స్క్ పట్టణాలుకూడా రష్యనులకు వశపడినట్లు మార్షల్ స్టాలిన్ మూడవప్రకటన తెలియజేస్తున్నది.

సైలీషియాకు దాదాపు 15 మైళ్లలో

దాదాపు 15 లక్షల రష్యన్ సేనల మహోధృత విజృంభణకు తట్టుకోలేక కొన్నిస్థానాలలో సర్వనాశన ప్రమాదాన్ని ఎదుర్కొంటూ జర్మన్ దళాలు కొత్తశ్రేణులకు తిరోగమనం సాగిస్తున్నవి. జ్టోపోవా పరిసరాలలో రష్యనులు ప్రవేశించారనీ ఇది సైలీషియాకు 15 మైళ్ల లోవున్నదనీ లుబ్లిన్ ప్రకటన. ఫ్రెంచిరేడియో ఈ వార్తను అందుకొని తిరిగి ప్రకటిస్తున్నది.

సైలీషియా దిశగా....

మార్షల్ కోనివ్ సేనల కుడిపార్శ్వం ఐదురోజుల వ్యవధిలో 100 మైళ్లకుపైగా పురోగమించి, సైలీషియాలోని పారిశ్రామిక పరగణాపైకి విశాలరంగంలో పురోగమిస్తున్నది.

నారూనది పడమటి ఒడ్డుపై వున్న రెండు స్థావరాలనుంచి ద్వితీయ వైటు రష్యను సేనలు బ్రహ్మాండమైన ఫిరంగిదళాల సహాయంతో జనవరి 14 వ తేదీన విజృంభణ ప్రారంభించినవి. బలీయమైన జర్మను రక్షణలలో పెద్దగండు కొట్టగలిగినవి. తీవ్ర శత్రు ప్రతిఘటనను ఎదుర్కొంటూ జర్మను శ్రేణిలో కొట్టివగండి 63 మైళ్లవరకు విస్తరింపజేసినవి. మాకో, ఫుల్టస్క్, సీసిమనో, నవమియాస్టో, మాసీల్‌స్క్ పట్టణాలను పట్టుకొన్నవి. వార్సాను ఆక్రమించిన రష్యనుసేనలు గూడా కల్యాణ్జా అనే పట్టణాన్నీ, ఇంకా 800 జనపదాలను కూడా ఆక్రమించినవి.

దక్షిణ పోలెండులోని ప్రధాన జర్మను రక్షణ స్థానం క్రాకోపట్టణం పశ్చిమమైటు కాల్పాలిక పోలిష్ ప్రధాన సోసోబ్కా-వెరాస్కీ స్వయంగా లుబ్లిన్ రేడియోలో ప్రకటించాడు

లోడ్జ్ సమీపంలో...

మార్షల్ జుకోవ్ సేనలు లోడ్జ్ పట్టణ సమీపంలో దక్షిణదిశగా చేరినవనీ, ఇది వార్సాకు నైరుతిదిశగా 60 మైళ్లదూరంలో టోమాస్జోవ్ ప్రాంతంలో వున్నదనీ జర్మను హైకమాండ్ రేడియో ద్వారా ప్రకటిస్తున్నది.

ఇప్పటివరకు వెలువడిన జర్మను ప్రకటనలు పశ్చిమరంగవార్తలతో ప్రారంభమయేవి. కాని ఈ రోజు వెలువడిన ప్రకటన రష్యనురంగ యుద్ధ వార్తలతో ప్రారంభమైంది.

ఈ జర్మన్ ప్రకటనలో వున్న విశేషాలు ఇవి: "బాల్టికు పశ్చిమంగా రష్యనుసేనలు మన రక్షణలలోకి చొచ్చుకు రాగా జర్మనులు పలోరాహోరీగా ప్రతిఘటిస్తున్నారు. విస్తులానది మలుపులో పరిస్థితి మరీ విషమించింది. రష్యన్‌లాంకు దళాల ఆక్రభాగాలు క్రాకో ఈశాన్య దిశగా చాలావరకు చొచ్చుకుర గలిగినవి. వార్సాకు ఉత్తరంగా రష్యనులు పెద్ద గండ్లు కొట్టారు. రోమింటేన్‌కు పశ్చిమ జర్మను మధ్య కూడా సోవియట్‌దళాలు జర్మన్ శ్రేణి భేదించాలనియత్నించినవి."

250 మైళ్ళ రంగంలో...

వారూనదిపై చెలరేగిన విజృంభణ ఫలితంగా సోవియట్ సేనలు ప్రస్తుతం ఇరుమింగ 250 మైళ్ల నిడివిగల ఒకే ఒక రంగం

(2-వ పేజీ చూడుడు)

బెర్లిన్‌పై రష్యన్ విజయ యాత్ర!

లండన్, జనవరి 17, "బెర్లిన్‌పై రష్యన్‌సేనల విజయయాత్ర సాగుతున్నది. జర్మనీ చేరడానికి సోవియట్ సేనలు ఆఖరు అవరోధాలను అధిగమిస్తున్నవి. బెర్లిన్‌లో విజయ ప్రవేశం జరపాలన్నదే రష్యనుల పవిత్రలక్ష్యం. వీరి విజృంభణను ఎవరూ అరికట్టలేరు." అని మాస్కో రేడియో బుధవారం అర్ధరాత్రి వేళ ప్రకటించింది.

ఫార్మోజాపై మిత్ర విమానాల దాడి

మకోపై బాంబులు

వాషింగటన్, జనవరి 17: ఈ వారం ఫార్మోజామీద దెబ్బతీసిన వందకుపైగా అమెరికన్ గాలికోట విమానాలదాడి మూలాన మంచిఫలితాలు చేకూరాయని యుద్ధశాఖ ప్రకటన చెబుతోంది. పైనా స్థావరాలనుంచి వెళ్లిన గాలికోట విమానాలు పగటివేళలో పించికూ పరిసర ప్రదేశాలలోని సైనిక లక్ష్యాలను బాంబుచేశాయి. శత్రువిమానాన్ని శత్రువులప్రతిఘటన అల్పంగా నుండెను. మిత్రవిమానాలన్నీ సురక్షితంగా తిరిగివచ్చాయి.

మాకోపై దాడి

చైనాలో క్యాంటన్ సదీముఖంకద్దు మాకోఅనే పోర్చుగీస్ దీవిమీద మిత్రవిమానాలు మంగళవారం దాడిగావించెనని అధికారప్రకటన దెలుపుతోంది.

జపాను నావల ముంపు

అమెరికా నావికాబలాలు పెసిఫికులో 250000 టన్నుల జపాను నావలను ముంచాయని అమెరికా నావికాధికారి యీదినం పత్రికా ప్రతినిధుల సభలో చెప్పాడు.

రాయిటర్.

ఇటలీ యుద్ధం

ఇటలీ, జనవరి 17: రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

ఇటలీలో నొప్పి యుద్ధ చర్య లేమీ జరుగక పోయిననూ అష్టమ రంగమున పహరా పన్నులపట్ల మార్షల్ కపర్లిగారు కొంత ఆదుర్దా కనపరుస్తున్నాడు సెప్టెంబరునాటి తీవ్ర స్థానికచర్యలు మాత్రమే సాగుతోంది. రాయిటరు.

యంత్రపరిశ్రమకనుబంధంగ వ్యవసాయాభివృద్ధిఉండాలి

బొంబయిప్రణాళిక కర్తల అభిప్రాయప్రకటనలు

బొంబాయి, జనవరి 17: బొంబాయి పారిశ్రామికప్రముఖులు యుద్ధానంతర భారతదేశ పారిశ్రామికాభివృద్ధికొరకై తయారుచేసిన ప్రణాళిక తాలూకు రెండవ నివేదికనుగూర్చి పారిశ్రామికప్రముఖులందరును చర్చించారు. ఈ నివేదికమీద సంతకములు చేసినటువంటి సర్ పురుషోత్తమదాసు రాంజీదాసుగారును, జే. ఆర్. డి. తాతాగారును, జాన్ మత్తయిగారును ఏ. డి. ప్రాఫ్‌గారును, పత్రికా ప్రతినిధులతో మాట్లాడి విషయములను వివరించిరి.

సర్ పురుషోత్తమదాసు రాంజీదాసుగారు యిలా అన్నారు:

ఈ నివేదికను తయారుచేసిన మేమందరము యంత్రాగార పరిశ్రమల ఆసాములమైనప్పటికీ మన దేశార్థికాభివృద్ధినిగూర్చి ఆలోచించుటలో యంత్రాగారములకు భామాందులమనే భావంతో స్వలాభాపేక్షతో ఆలోచించలేదు. కేవలం దేశక్షేమమే ప్రధానంగాఎంచి మేముకూడా భారతీయ పౌరులమనే భావంతో ఆలోచించాము. మేము యిప్పుడు జోపిన చర్చల మూలంగాచేసిన నిర్ణయములు స్థిరమైన అంత్యనిర్ణయములే ఈ నివేదికలోని అంశములు మేము ఏకగ్రీవంగా ఆమోదించి నిర్ణయించిన అంశములై యున్నవి.

ఈ ప్రణాళికలో మేము సూచించిన పద్ధతులను అమలుపరచడానికి దేశంలో జాతీయప్రభుత్వవర్గం ఏర్పడాలి అది పూర్తిగా ప్రజాప్రాతినిధ్యం గల జాతీయ ప్రభుత్వమై యుండాలి.

బ్రిటనులోని నిలవలు

భారతదేశం ఇంగ్లండుకు యుద్ధావసరముల నిమిత్తం సప్లయిచేసిన సరకులకు భారతదేశానికి ఇంగ్లాండు బాకీపడియున్న మొత్తము కోట్లకొలదిగా పెరుగుచున్నది. ఇంగ్లాండు ద్రవ్యమానములో అనగా పౌనులు పిల్లింగల ద్రవ్యమానంలో లెక్కతేలిన యీస్టర్లింగు బాకీమొత్తమును ఇంగ్లండువద్దనుండి వసూలుపరచుకొనే విషయములో ఒక సవ్యమైన సరసమైన పద్ధతికి ఇంగ్లండును ఒప్పించాలని ఇండియా ప్రభుత్వం గట్టిప్రయత్నం చేస్తోంది. ఇంత పెద్ద బాకీమొత్తమును బ్రిటిషువారు చులకనగా లేదు పొమ్మనజాలరు

జే. ఆర్. డి. తాతాగారి అభిప్రాయాలు

జే. ఆర్. డి. తాతాగారు నివేదికనుగూర్చి యిలా చెప్పారు: ఆర్థిక ప్రణాళికలోని యీ రెండో భాగంలో వ్యవసాయాభివృద్ధి నిగూర్చియు తత్సంబంధమైన నిలవ పద్ధతులనుగూర్చియు చర్చించాము.

ప్రభుత్వమువారికి రెవెన్యూ వసూలు చేసేటటువంటివీన్నీ, సాధారణ పరిపాలనా వ్యవహారాలు చూచేటటువంటివీన్నీ ఉద్యోగీయ సిబ్బందిగాక, ఆర్థికాభివృద్ధిని కట్టుదిట్టంగా నడిపించుట ఒక ప్రత్యేక సివిలు సర్వీసు సిబ్బందీ ఉండాలి.

డాక్టరు ముత్తయిగారు

డా॥ జాన్ మత్తయిగారు కొన్నిప్రశ్నలకు సమాధానంగా యిలా చెప్పారు: గాంధీ సిద్ధాంతము ననుసరించి అగర్వాలాగారు తయారుచేసిన ఆర్థికాభివృద్ధి ప్రణాళికనున్నూ, యీ ప్రణాళికకున్నూ ముఖ్యమైన వ్యత్యాస మొకటి ఉంది. ఈ బొంబాయి ప్రణాళికలో యంత్రాగార పరిశ్రమాభివృద్ధి లక్ష్యంగా ఉంచుకొని తదనుగుణంగా వ్యవసాయాభివృద్ధికి కార్యక్రమమును నిర్ణయించాము. కాని, అగర్వాలాగారి ప్రణాళికయందు వ్యవసాయాభివృద్ధియే దేశసౌభాగ్యమునకు ప్రధాన లక్ష్యంగా స్వీకరింపయున్నారు.

డా॥ మత్తాయిగారు మట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయానికి జాలుపు విధాలుగా మకూపకారం చేస్తుందన్నారు. (1) భూమిని ఆశ్రయించుకొని జీవించవలసిన జనసంఖ్య ఎక్కువైపోతున్నది గనుక కొంతమంది జనానికి ఉత్పత్తి వృద్ధి కాగల ఫ్యాక్టరీలలో జీవనోపాధి కల్పించి ఆకర్షించడంవల్ల భూమిని నమ్ముకొని యున్న జనసమూహపు ఉత్తిని తగ్గించడ మగును, (2) వ్యవసాయదారులు పండించే పంట పరకలకు ఎక్కువగిరాకీ ఏర్పడడానికి ఫ్యాక్టరీల అభివృద్ధి ఆక్కరకు వస్తుంది. (3) జనానికి కావలసిన జీవితావసర వస్తువులు భారీ ప్రమాణంగా ఫ్యాక్టరీలలో తయారుకావడంచేత అవి చవుకగా సప్లయి అవుతాయి. అందువల్ల ప్రజల కుటుంబ జీవనవ్యయం తగ్గుతుంది. (4) రాజకీయాభివృద్ధికి ప్రజలలో ఒకవిధమైన కట్టుదిట్టమును క్రమశిక్షణ ఉండాలి పారిశ్రామికాభివృద్ధివల్ల అటువంటిది దేశంలో ఏర్పడుతుంది.

దేశంలో పాటుపడి పనిచేసే జనాన్ని లెక్కించడంలో మేము స్త్రీలను మినహాయించి లెక్కించడమయినది. తాము ఇంటివద్ద పనులను చక్కబెట్టుకుంటున్న స్త్రీల ప్రధాన బాధ్యతయై తూయున్నది. దేశంలోవిద్యావ్యాప్తిఎక్కువైతే, విద్యావంతురాండ్రయిన స్త్రీలు చాలామంది ఉద్యోగాలు చేయవచ్చునాని అట్టి అవకాశములను మేము గణించలేదు.

ఫ్యాక్టరీలలో పనిచేసే జనానికి ఉండే ఆదాయంకంటె వ్యవసాయంలో పనిచేసే వారికి తక్కువ ఆదాయం ఉంటుంది. కారణం ఏమంటే ఫ్యాక్టరీలలో వస్తుసామ్రహెచ్చుప్రమాణంలో ఉత్పత్తిఅవుతుంది. రాబడి హెచ్చుగనుక, వేతనాలుకూడా హెచ్చుగా ఉంటాయి. దేశంఅంతటను పాటకపుజనానికి సర్వత్ర సమానంగా వర్తించే ఒక స్థిరప్రమాణమైన కూలీరేటును నిర్ణయించడం కష్టం.

ఏ ప్రాంతంలో ఏ పరిశ్రమలు వృద్ధి పొందాలనే విషయమై కొంత చెప్పవలసియున్నది. పాకిస్తాను లో చేరగలదని చెప్పబడే ప్రాంతంలో పరిశ్రమలు వృద్ధి పొందడానికి అవకాశాలేదని కొందరు అనుచున్నారు. కాని, ఆమాట నేను అంగీకరించను. ఆ విషయంలో సత్యమెంతవరకున్నదో సరిగ్గా పరిశోధన చేయలేదని మాత్రం చెప్పగలను.

సోషియలిస్టు విధానం విమర్శ

సొంత సంపాదనల విషయంలో ప్రజలకు తారతమ్యాలు లేకుండా సమత్వం సిద్ధింపచెయ్యాలని రష్యాలో కట్టుదిట్టాలు చేశారు. అది చాలా పెద్దపొరబాటు, కష్టించినకొలదీ ఎక్కువ ఆర్జించవచ్చుననే ఆశ ఉంటేనే ఎక్కువ ఉత్సాహభరితనివేశం ప్రజలలో ఉంటుంది. కనుక రష్యా తొక్కిన తప్పుమార్గమును మేము తొక్కదలచుకోలేదు.

సర్ పురుషోత్తమదాసుగారు ఇంకా యిలా అన్నారు: ఏ ప్రభుత్వమైనప్పటికీ కొన్ని పొరబాట్లుచేయగలరు. కాని, ప్రజాప్రతినిధులుగల ప్రభుత్వవర్గం ఉన్నప్పుడే యీఆర్థిక ప్రణాళికయొక్క లాభప్రయోజనములు ప్రజలకు ఎక్కువగా లభిస్తాయి. ఈ ప్రణాళిక సులభంగా అమలుజరుగుతుంది.

పశ్చిమరంగ యుద్ధగమనం

లండన్, జనవరి 17 : సెయింట్‌విత్‌కు 8 మైళ్లు పశ్చిమంగావున్న విల్‌సామ్ పట్టణం మిత్రసేనలకు వశపడింది. హోఫెలియిజ్‌కు పశ్చిమంగా 5 మైళ్లపొడవు, మూడు మైళ్ల వెడల్పుగల ప్రాంతంలో జర్మనులు చిక్కుబడ్డారు కీరిం మిత్రసేనలు సంహరిస్తున్నవి. కిల్‌జ్జ్‌నుంచి సెయింట్‌విత్ వరకు కొత్త శ్రేణి ఏర్పాటుకు జర్మనులు తాపత్రయపడుతున్నారు.

గంటల పంచాంగం

తారణ సం॥ మాఘ శు॥ షష్ఠి 1945 సం॥ జనవరి 19 శుక్రవారం
సు॥ మ రా 12-36 ఉ భా రా 10-1 వర్జ్యం ఉ 8-40 మొ 10-9 వరకు.

శు॥ సప్తమి జనవరి 20 శనివారం
శ॥ స రా 10.4 రేవ రా 8-10 వర్జ్యం ప 9-4 మొ 10-33 వరకు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ శు॥ షష్ఠి
శుక్రవారము

స్త్రీల కర్తవ్యము

వైదికయుగం మొదలుకొని హైందవసంఘంలో స్త్రీకి గల స్థానం అనమానము. స్త్రీలు ఉపదేశికలు, ఉద్గ్రంథచరయితలు, రణవ్యాపారపారీణలు, రాజనీతి విశారదలు, సుప్రసిద్ధకవయిత్రులు, సరసకళాకోవిదలు. స్త్రీకి అలభ్యమైన వ్యాసంగము గాని, స్త్రీచే అలంకరించబడని జీవితశాఖ గాని లేదనే చెప్పవచ్చు. పతులయెడల సతులకూ, సుతులయెడల తల్లులకూ గల ప్రభావం మహాపురుషుల జీవితచరిత్రల నుండి కొల్లగా గ్రహించవచ్చు. మహమ్మదు ప్రవక్త ఆతని ధర్మపత్నిచేత ఉత్తేజితుడైనట్టు శ్రీమతి సరోజినిదేవి నిన్న ఆంధ్ర మహిళాసభ ఉపన్యాసంలో పేర్కొన్నది. ఎంతదూరమో పోనక్కరలేదు. చేరువను ఆంధ్ర చరిత్రనుంచే ఖడ్గతిక్కనసతి, పల్నాటివీరనారీమణి మగువమాంచాల ప్రభృతి ఆదర్శమహిళల వీరగాథ లనేకం వివరించవచ్చు. ఇంతవరకిది నిర్వివాదమే. కాని దేశపరాధీనత మొదలైన కారణాంతరాలచేత స్త్రీ పురోభివృద్ధి ఇటీవల కొన్నిశతాబ్దాలుగ కుంటువడినమాట వాస్తవము. స్త్రీలలో వ్యాపించిన అవిద్యా, అబలత్వమూ, ఆచారదాస్యముల బోలు పలుదోషముల కివే హేతువులు. గత శతాబ్దములో రాజారామమోహనరాయల తరువాత నేటికి గాంధిమహాత్ముని వలె స్త్రీ జనోద్ధరణకు తోడ్పడిన వ్యక్తి మరొకరు లేరు. మహాత్ముని శంఖారావంతో బయల్వెడలిన జాతీయోద్యమం బహుముఖాల భారత జాతిని ఉద్బోధించింది. తక్కిన వాటితో బాటు మహిళోద్ధరణ కూడా సర్వసంపన్నంగా వర్ధిల్లింది. అందుచేత శ్రీమతి సరోజినీదేవి, శ్రీ విద్యావతి జెవిగార్లు భారత నారీలోకం గాంధిమహాత్ముడికి ఎంతగా రుణపడివున్నదో వివరించడంలో అత్యుక్తికి లోనుగా లేదు. గాంధిజీ ప్రబోధంయొక్క ఫలితంగా ఆంధ్రదేశంలో మహిళాభ్యుదయ సంస్థలనేకం బయలుదేరి ఎన్నదగిన సేవలు చేస్తున్నవి. కాని వీటి కన్నింటికీ సర్వసమమైన ఒక కార్యక్రమం గాని, ఒక విద్యాధానం గాని ఇంతవరకు ఏర్పడలేదు. ఆంధ్రరాష్ట్ర స్త్రీ విద్యామహాసభనా రింతకు గాను ఒక ఉపసంఘాన్ని నియమించి కార్యారంభం చేయడం సముచితము. ఆంధ్రస్త్రీలు అఖిల భారతదృష్టినీ, విశ్వమానవ భావాన్నీ అలవరచుకొనవలసిన ఆవశ్యకతను గూర్చి సరోజినీదేవి గారు చక్కని సందేశ మిచ్చారు. ఆంధ్రైక్యమ సర్వహితము గాని, ఆంధ్ర వ్యక్తిత్వ పోషణము గాని, శ్రీ సరోజినీదేవిగారు ప్రబోధించిన ఆదర్శాలకు విరుద్ధ మెంత మాత్రము కాదు. సర్వతోముఖమైన స్వాతంత్ర్య మహోద్యమంలో స్త్రీలు ఇతోధికంగా పాల్గొని దేశమోక్షము సాధించవలె నని శ్రీ దేవిగారు చేసిన ఉపదేశం మాననీయము.

అధికార దుర్వినియోగం

'లేనివారిని వేధించరు, బలవంతపరచికొనిపించరు. కలవారు మాత్రం ఎక్కువగా కొనాలి.' బీహారు రాష్ట్రంలో 'నేవల్ సేవింగ్సు' పక్ష ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ రూథర్‌ఫర్డ్‌గారు అన్నమాటలివి.

యుద్ధనిధికి ధనం వసూలు చేయడంలో గాని, యుద్ధబాండ్ల అమ్మకంలోగాని ఎలాంటి నిర్బంధ చర్యలనూ అధికారులు చేయరాదని పైఅధికారులు పదేపదే హెచ్చరికలు చేస్తూనే వున్నారు. గ్రామాల్లో స్వల్పఅధికారులు ప్రజలను నిర్బంధించి యుద్ధనిధికి ధనం వసూలుచేస్తున్నారనీ, రైతాంగము చాలా బాధలకు లోనగుతూ వుందనీ ప్రజాసంస్థలు ప్రభుత్వాధికారులకు విన్నవించుచునే వున్నారు. సంయుక్తరాష్ట్రముల రైతుసంఘం యుద్ధబాండ్ల విక్రయ సందర్భమున అధికారుల అత్యాచారముల విచారించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవలనే ఒక తీర్మానం చేసింది. మన రాష్ట్రమున వేరుక తిరుపూరు ప్రాంతంలో రెవిన్యూఅధికారుల అసాధారణ ప్రవర్తనను గురించిఇదివరలో ప్రకటించినాము నేడు ప్రకటింపబడిన పాట్నాహైకోర్టుతీర్పువల్ల నేమి, యుద్ధారంభం నుంచీ నేటివరకూ కూడా ప్రజానాయకులు ప్రజాసంస్థలు ప్రభుత్వాలకు గావించిన విజ్ఞాపనలవల్ల నేమీ ఉన్నతాధికారులు నిగ్గు యించిన విధానానికి కింది అధికారులు ఆచరించే పద్ధతులకూ ఏమీ సాయ్యంగాని, సంబంధం గాని లేదని స్పష్టమవుతూవుంది. రాజమహాల్ సబ్‌డివిజనల్ ఆఫీసరు రాయ్‌సాహెబు ఆర్. ప్రసాద్‌గారినీ గురించి న్యాయమూర్తి మెండిత్‌గారు చేసిన 'రిమార్కులు' ప్రభుత్వ ఉన్నతాధికారులూ, కింది అధికారులూ కూడా గమనించవలసియున్నది. "అందు న్యాయాధికారులకు మల్లెనే ఒక లక్ష్యానికి అతడు సేవకుడుగా ఉండి తీరవలెను. ఆలక్ష్యం ఏమంటే న్యాయ పరిపాలనము. అది అన్ని ధర్మాలకంటే, అన్నిఅధికారాల కంటే గొప్పది. ఈ విషయము అతడు మరువకూడదు."

మన దేశంలో మేజస్ట్రీరియల్ కోర్టు లన్నీ, పాట్నా న్యాయమూర్తిగారన్నట్టు, "జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారులకు లోబడి ఉన్నాయి. తరచు న్యాయనిర్వహణం, కార్యనిర్వహణం ఒక్కటే చేయవలసి వుంటుంది." ఈ పరిస్థితిలో అధికార దుర్వినియోగం జరగడంలో అసహజం ఏమీ వుండదు. కార్యనిర్వహణంకోసరం కోర్టులను ఉపయోగించుకోకుండా చూచుకోవలెనని పాట్నా న్యాయమూర్తిగారి సలహా ఉచితమైనదే. కాని అనుభవంలో అధికారులు ఇలాంటి సలహాలు గమనించి, పాటించి ప్రవర్తిస్తారని చెప్పడానికి ఇంకనూ నిదర్శనాలు కావలసి వున్నవి. కనుకనే న్యాయస్థానాలను, ప్రభుత్వాధికారుల పెత్తనానికి లోబడకుండా చేసి, రెంటినీ వేరుచేయాలని కాంగ్రెసు చాలా కాలంగా కోరుతూ వున్నది. పాట్నా న్యాయమూర్తి తీర్పు ఈ కోరిక ఎంత సవ్యమైనదో, మరో సారి వెల్లడి చేస్తూవుంది.

భారతీయులయెడ విచక్షణ

ఉపాధ్యాయుని నియామకంగురించి బ్రైటన్ సంఘంలో చర్చ

దక్షిణాఫ్రికా సమస్యపై బిన్నాభిప్రాయాలు

బ్రైటన్, జనవరి 17: బ్రిటిషు సెకండరీ పాఠశాలలో ఒక భారతీయుని ఉపాధ్యాయునిగా నియమించడంగురించి బ్రైటన్ విద్యాసంఘం సమావేశంలో తీవ్రచర్చ జరిగింది. కెప్టెన్ హోల్మన్‌గారు భారతీయు ఉపాధ్యాయుడ్ని నియమించలేదని వాదించినారు. తనకు భారతదేశంలో ఎనిమిదేళ్ల అనుభవం వుందన్నారు కమిటీ చాలా చిక్కుల్లో పడనన్నదనీ ప్రాంక్, పక్షిమాల నైతిక లక్ష్యాలు పూర్తిగా భిన్నం అనీ తెలిపినారు. హోల్మన్‌గారి అభిభాషణయెడ అసమ్మతి తెలుపుతూ బ్రైటన్ మాజీ మేయరు హ్యూజిట్‌గారిలా అన్నారు. "ఈ వర్ణ వివక్షత పూర్తిగా నాశనం అయ్యేరోజును నిరీక్షిస్తున్నాను. ప్రస్తుత విషయం ఇందుల కేవిధంగానూ సహాయపడదు."

క్రైస్తవమత నైతిక లక్ష్యాలకంటే హిందూమతం, మహమ్మదీయమతం నైతిక ప్రమాణాలు ఏవిధంగానూ తక్కువని తానన్నదూ వినలేదని కౌన్సిలర్ కిలెన్‌గారు అన్నారు. యుద్ధకృషికి ఎంతో సహాయంచేసిన దేశం విషయంలో ఈలాంటి విచక్షణ రావడం సంతాపకరంగా వుందన్నారు.

ఇంగ్లండ్‌లోకి వర్ణవివక్షతను ప్రవేశపెట్టడానికి వొక నీచప్రయత్నం అని మార్టన్ థామస్‌గారు విమర్శించినారు.

చివరికి హోల్మన్‌గారి సవరణ వీగిపోయింది. భారతీయుడ్ని ఉపాధ్యాయునిగా నియమించడానికి కమిటీ తీర్మానించింది.

కెప్టెన్ హోల్మన్ సవరణను బ్రైటన్ విద్యాసంఘం నిరాకరించినందుకు హర్రిస్టు 'కుబినింగ్ స్టార్' పత్రికలో ఒక రచయిత ఇలా వ్రాసినాడు: "హోల్మన్‌గారి దూషణ పూరితమైన ఉపన్యాసానికి తగినపనే జరిగింది. గత సంగ్రామంలో పశ్చిమరంగంలో భారతీయుల సాహసాన్ని గురించి కిచనర్ గావించినప్రశంస ఈ యుద్ధంలో జనరల్ ఆలెగ్జాండర్, ఫీల్డ్ మార్షల్ మాంట్గమరీల భారతసైనిక స్తుతిని కెప్టెన్ హోల్మన్‌గారికి జ్ఞాపకంచేయడం మంచిది. వర్ణవివక్షతలకు వ్యవధిలేదు. అలాంటి వివక్షతను నిరూపించడానికే మేము బద్ధకంకలవైనాము బ్రైటన్ దారిచూపింది. బ్రైటనుయువకులకు పాఠం చెప్పమని భారతీయుడ్ని ఆహ్వానించడంలో ఆయనకు ప్రత్యేక హక్కులనుగాని, ప్రత్యేక ఆదరాన్నిగానీ ఏమీ చూపడం లేదు. ఆయనకుగల విశేష విజ్ఞానంగాని, ఆయన ముఖవర్ణంగాదు ప్రధానం."

దక్షిణాఫ్రికాలో వర్ణవిభేదం

బొంబాయి, జనవరి 17: దక్షిణాఫ్రికాలోని భారత హైకమిషనర్ అధికారాలను కుక్కచేయడానికీ, దక్షిణాఫ్రికా భారతీయుల రక్షకులు భారతప్రభుత్వవారి సాక్షిని తొలగించడానికీ దక్షిణాఫ్రికా ప్రభుత్వ పన్నాగాలను విమర్శిస్తూ స్వామిభవానీదయాల్, యం. ఏ. జాడ్వట్‌గారలీ సంయుక్త ప్రకటనను గావించినారు.

"నేటాల్ ఇండియన్ కాంగ్రెసూ, యూనియన్ ప్రభుత్వానికీ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల యూనియన్ ప్రభుత్వం మళ్లా కయ్యానికి కాలుదువ్వుతున్నట్లు కనిపిస్తుంది తగాదా భారత హైకమీషనర్‌కూ, భారతీయ ప్రాతినిధ్యానికీ సంబంధించివుంది. కమీషనర్‌కూ, కాంగ్రెస్‌కూ మధ్య చీలికలు కల్పించి దక్షిణాఫ్రికాలోని భారతీయుల బలహీనపరచడానికి యూనియన్ ప్రభుత్వం ప్రయత్నిస్తూవుంది. యూనియన్ ప్రభుత్వ ప్రయత్నాన్ని భారతప్రభుత్వమూ, భారతీయులూ ప్రతిఘటించి తీరుతారు."

జనరల్ స్మట్సుకు నేటాల్ కాంగ్రెస్ లేఖ

డర్బన్, జనవరి 17: ప్రిటోరియా ఒడంబడిక నవుపరించి జారీచేసిన శాసనాలన్నీ తొలగించవలసినదనీ అలాచేస్తే భారతీయులకున్నను మళ్లీ మొదటిమంచీ విచారించే ప్రసంగటుందనీ నేటాల్ ఇండియన్ కాంగ్రెసువారు దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి జనరల్ స్మట్సు నడుగుతూ ఉత్తరం వ్రాశారు. కొపురపు ఆస్తుల శాసనం, ఇళ్ళశాసనం, ఆక్రమణ శాసనం రద్దుచేయుగోరినారు. రాష్ట్రీయ శాసనాలయెడ ప్రభుత్వం అవలంబించిన వైఖరివల్ల సంగతితంతా కొత్తగా అలోచించే వీలు లేదనీ, అంగుళమల్లనే బ్రూంకమిషన్‌తో సహకారం మానేసి తమమరతులు ఏవో చెప్పవలసివచ్చిందనీ పెగ్గింగ్ ఆక్టుకు వెటనే రద్దుచేసి భారతీయులకి గృహనివేశాలు ఏర్పరచాలనీ కాంగ్రెసువారు తెలుపుతున్నారు. భారతీయులకు విద్యాభ్యాస సౌకర్యాలు, ఉద్యోగాలు సమకూర్చవలెను. ఇకమీదా ఇంతవరకు జరగవలసిన ఓటు హక్కు మళ్లీ లభించి భారతీయులను దక్షిణాఫ్రికా పౌరులుగా స్వీకరించేవరకు ఇప్పటి దుస్థితే ఉంటూఉంటుందని ఉత్తరంలో వ్రాశారు.

దక్షిణాఫ్రికా జాతిసంబంధాల సంఘ సమావేశం

కేప్‌టౌన్, జనవరి 17: "ఇట్లోగాని, ఫాక్టరీలలోగాని, గనులలోగాని పలవచ్చిన కార్మికులను ఉపయోగించడంవల్ల మామూలు కుటుంబ జీవన మే పాడైపోతోంది." అని మారిస్ జెబ్‌గారు దక్షిణాఫ్రికా రంగుజాతుల సంఘసమావేశానికి అధ్యక్షత వహించి చెప్పినారు. సామాన్య కుటుంబ జీవనానికి ప్రధానమైన మూడు హంగులూ లేవన్నారు. మంచి ఇళ్లు, విజ్ఞానం, పరిపోవు వేతనాలు- ఈ మూడు ప్రధాన అవసరాలుగా జెబ్‌గారు పేర్కొన్నారు.

'మాగజీన్ బారక్సు' లో నివసించుతూ వున్న భారతీయ కార్మికుల కుటుంబస్థితిగతులపరిశీలన ఫలితంగా కుటుంబ పెద్ద సంపాద్యం అంతా ఒక్క తిండికి మాత్రమే సరిపోతుందని స్పష్టమైనట్లు జెబ్‌గారు చెప్పారు. నూటికి డెభ్భై కుటుంబాలు అప్పులపాలైనవని కూడా వీరు తెలియచేసినారు. ఉచితంగా ఇళ్లు దొరికినా, ఆదాయం అంతా తిండికే సరిపోతే సాంఘికంగా ఆరోగ్యవంతమైన కుటుంబని తయారు చేయడం సాధ్యం కాదని జెబ్‌గారి అభిప్రాయం.

దక్షిణాఫ్రికాలో ప్రధానంగా వర్ణ సమస్యలు లేవనీ, ఉన్నసమస్యలు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మానసిక సమస్యలనీ జెబ్‌గారు స్పష్టం చేసినారు. "మనం ప్రజలను వేరుచేయడం గురించి అతిగా ఆలోచించుతాం. అందరి క్షేమానికీ ప్రజలు ఏమి చేయగలరో ఆలోచించడం లేదు. మనకు వర్ణచైతన్యంగాక వర్ణఅంధత్వం పట్టుకుంది. ఒకరినొకరం బాగా తెలుసుకోవలసిన అవసరం వుంది." అని హెచ్చరించినారు.

మహాదేవ దేశాయి స్మారక సంఘ సభ

కాశీలో 23 తేదీ సమావేశము

లక్నో, జనవరి 15: ప్రథమ సం॥ రా॥ల మహాదేవదేశాయి స్మారకసంఘ సమావేశం కాశీలో జనవరి 23, 24 తేదీలలో జరుగును. ఈ సభకు అధ్యక్షత వహింపవలసిన దని మహాత్ముని ప్రార్థించియుండిరి. కాని ఆరోగ్య కారణములవల్ల ఆయన నిరాకరించెను. సేవాగ్రాం నుండి ప్రత్యేక వార్తాహరునిద్వారా ఒక సందేశమంప ఆయన వాగ్దానముగావించెను. ప్రొ॥ భక్సాలీగారు గాని, శ్రీ ప్యారీలాల్‌గారుగాని వచ్చెదరనియు, సభాధ్యక్షత వహింపవలసినదని వచ్చినవారిని కోరెదరనియు అనుకొనుచున్నారు.

కాశీవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులగు సర్. రాధాకృష్ణన్‌గారు సభను ప్రారంభించెదరు. బాబూ పురుషోత్తంజాస్ టాండన్‌గారును, సంపూర్ణానందుగారును ఉపన్యాసకులుగా నుండెదరు.

మహాదేవదేశాయికి తగిన స్మారకచిహ్నము నెలకొల్పు ప్లాను ఈసభలో తయారు చేయబడును. (ఓ. ప్రె.)

కస్తూరీబా స్మారకనిధి

వసూళ్లు 1 కోటి 24 లక్షలు దాటినవి

బొంబాయి, జనవరి 17: క్రొత్తగా పునర్నిర్మింపబడిన కస్తూరీబా గాంధిజాతీయ స్మారకనిధి సంఘ రాష్ట్రీయ కార్యదర్శులసభను ఫిబ్రవరి 15 తేదీ గురువారము నాడు సేవాగ్రాములో జరుపనిశ్చయించిరి. ఆయా రాష్ట్రములలో ముందు జరుగవలసిన కార్యక్రమములగూర్చి సభవారు రెండు, మూడురోజులు చర్చించెదరు.

ఇప్పటివరకు కస్తూరీబాయ్ స్మారక నిధికి 1 కోటి 24 లక్షల రూపాయలకు పైగా వసూలైనట్లు బొంబాయి కేంద్ర కార్యాలయమునకు చేరిన లెక్కలవల్ల తెలియుచున్నది. ఆ. ప్రె.

శ్రీ సరోజినీదేవికి విందు

చెన్నపురి, జనవరి 18: నేడు మధ్యాహ్నం శ్రీ పిఠాపురం యువరాజా, యువరాణీగార్లు శ్రీమతి సరోజినీదేవికి విందు చేసిరి. హిందుపత్రిక సంపాదకులు కె. శ్రీనివాసన్, ఇండియన్ ఎక్సుప్రెస్ సంపాదకులు శ్రీ రామనాథ్ గోయింకా, ఆంధ్రపత్రిక సంపాదకుడు శ్రీ శంభుప్రసాద్, సర్ బాలసుందరం నాయుడు, సర్ ఎస్. గోపాలస్వామి అయ్యంగారు, విజయనగరం రాణీ విద్యావతీదేవి మొదలైనవారు విందుకు వచ్చిరి.

రష్యాయుద్ధం

1 వ పేజీతరువాయి

గంలో పోరాడుతున్నదని చెప్పవచ్చు. ఈశేణి తూర్పుప్రష్యాకెదురు నైబుతి పోలెండు ద్వారా క్రాకోవ్‌కు విస్తరించి వున్నది మార్షల్ రొకొసవస్కీ, మార్షల్ ఝుకోవ్, మార్షల్ కొనిఎవ్ అనే ముగ్గురు ప్రముఖ రష్యన్ సేనానులు ఈ యుద్ధం సాగిస్తున్నారు. ఇంత బ్రహ్మాండమైన రష్యన్ విజృంభణ ఇదివరకెన్నడూ సాగలేదనే చెప్పవచ్చు. వీరి అధ్వర్యం కింద తూర్పురంగంలో ప్రస్తుతం 150 పైని కదళాలకు తక్కువ కాకుండా పాల్గొంటున్నవని జర్మన్ హైకమాండ్ సూచిస్తున్నది. అంటే కనీసం 15 లక్షల మంది రష్యన్ సైనికులు వుంటారన్నమాట.

వారూ నదిదగ్గ విజృంభించిన రష్యన్ సేనలు 25 మైళ్లు ముందుకు దూకగలిగినవి. మార్షల్ ఝుకోవ్ సేనలు విస్తులానది దిగువ భాగందిక్కుగా ముట్టడి సాగిస్తున్నవి.

జర్మనీకి 40 మైళ్లలో

మార్షల్ కొనిఎవ్ సేనలు జెట్టోపోవాకు తక్కువగా జర్మనీ సరిహద్దుకు 30 మైళ్లకు తక్కువదూరంలో చేరడంతో జర్మన్ పైలీషియాలో నాజీలకు తత్తరపాటు ఎక్కువవుతున్నది.

గంటగంటకూ సోవియెట్ అదనపు బలాల రాకతో పోలండు దాస్యముక్తికై సాగుతున్న యుద్ధోద్ధతి ఎక్కువవుతున్నది. గత గ్రీష్మ, హేమంత ఋతువులలో జర్మనులు నిర్మించుకున్న సైనికశ్రేణులు ఛిన్నాభిన్నమైపోతున్నవి. సోవియెట్ టాంకుబలాలు శరవేగంతో విజృంభిస్తున్నవి.

శత్రువుకు సర్వనాశన ప్రమాదం

మార్షల్ కోనిఎవ్, మార్షల్ ఝుకోవ్ సేనలు వార్సాకు దక్షిణంగా కలుసుకుని పోలిష్ రాజధానిపై విజృంభించినవి. రష్యన్ సేనలు మహాప్రవాహంవలె ముందుకు తోసుకు వస్తునందువల్ల, జర్మనులు ఇక కలఎత్తడానికి వీల్లేని పరాజయాలను ఎదుర్కొంటున్నారు. జర్మనులు సర్వనాశన ప్రమాదానికి గురి అవుతున్నారు.

జెస్టాపావా పట్టణం జర్మనీ సరిహద్దుకు తూర్పుగా 15 మైళ్లలో వున్నది. దీన్ని కోనిఎవ్ సేనలు చేరినవంటే గత శుక్రవారం మొదలు ఇప్పటివరకు రష్యనులు 110 మైళ్లు పురోగమించారన్నమాట. జెస్టాపావా పట్టణం వార్సా విడువన్నా ట్రంక్ రైలుమార్గంపై వున్నది.

బుడాపెస్టులో చక్రబంధంలో చిక్కుకుపడిన జర్మన్ సైనికులు తుత్తుక చుట్టూ వేసినఉచ్చును రష్యనులు మరీ బిగిస్తున్నారు.

పోలిష్ సేనలుకూడా వార్సాలో ప్రవేశం

వార్సాకు ఉత్తరంగా ప్రారంభమైన క్రొత్త విజృంభణలో మార్షల్ రొకొసోవిస్కీ సేనలు మూడు వరసలగావున్న జర్మన్ రక్షణశ్రేణులను చేదించినవి. ప్రథమ పోలిషు సైన్యభాగాలు కూడా రష్యన్ సేనలతోపాటు వివిధ దిక్కుల నుంచీ వార్సాలో ప్రవేశించినవి.

వార్సాప్రజల మనస్థయిర్యం

వార్సానగరం దాదాపు పదున్నర సంవత్సరాలపాటు నాజీ ఆక్రమణ కింద వున్నప్పటికీ రాజధానిలో ప్రజల మనస్థయిర్యం అజేయంగా వున్నదని లండన్‌లోని పోలిషు ప్రధాని ఆర్కిజెవ్‌స్కీ ప్రకటిస్తున్నాడు. "మనం స్వతంత్రంగా వుండడానికే ఈ యుద్ధం సాగిస్తున్నాము" అని కూడా ఇతడు తెలియజేస్తున్నాడు.

గ్రీస్

1 వ పేజీ తరువాయి

ఏథెన్సులో పోరు ఉడిగింది కనుక బ్రిటిషు పటాలాలను ఇతర రంగాలకి పంపవచ్చుగదా అని లిప్సన్ సూచించగా బ్రిటిషు పటాలాల చలవం విషయమై వచ్చిలు ఏమీ తెలుపడని అట్లే తెలిపాడు. ఈ సమయంలో బ్రిటిషుపటాలాలకు గ్రీసులో నిజంగయం చవచ్చువాయని లిప్సన్ అడుగగా గ్రీసులో ఇంకను జర్మను పటాలములున్నవని కస్సర్వేటివ్ సభ్యుడొకడనెను. ప్రభుత్వ ముత్తరమున జవాబులేదు.

కార్మికసమస్య అసంతృప్తి

లండను, జనవరి 16: నన్న కార్మిక నాయకులు పల్లి చర్చిలును చూచివచ్చారు. కాని వారికి సంతుష్టి ఏర్పడలేదు. వెంటనే లేబరు కార్యవర్గానికి తెలుపుకుంటారు. ఏమిచేయవలసినది పార్లమెంట్ లేబర్‌గ్రూప్‌వారు నిర్ణయిస్తారు. గురువారంనాడు చర్చిల్ ప్రకటనలో తగు హామీలు చెప్పకపోతే ఖండన తీర్మానం కూడా వస్తే రావచ్చు.

గ్రీసు సంఘటనలకు యావత్తూ తెలియలేదని నాయకులు అనుమానపడుతున్నారు. అసలు ట్రేడ్ యూనియన్లతో ప్రసక్తి లేకుండా బ్రిటిషువారి కనుకూలంగా 17 గురు ట్రేడ్ యూనియన్ నాయకులనే వారిని చేబట్టటం వింతగా ఉంది. లేబరు మంత్రి జెవిన్ స్వయంగా యేథెన్సు పోయిరావాలని లేబర్‌పార్టీవారు అనుకుంటున్నారు. ఇద్దరు ముగ్గురు ట్రేడ్ యూనియన్ ప్రముఖులను వెంట తీసుకుపోవచ్చును. లాస్కీగారిని చేర్కొంటున్నారు.

గ్రీస్ ప్రధాని ప్రకటన

లండన్, జనవరి 17: తిరుగుబాటు దార్లను దమనలీచేది లేదుగాని ఎలాగో ఉద్యమంలోకి దేశ సామాన్య శాసనాన్ని ఉల్లంఘించనివారిని కనికరించవచ్చునని జనరల్ ప్లాస్టిరాస్ తెలిపాడు.

ఏథెన్సులో పోరాటం జరిగినపుడు 2197 ఇళ్లు కూలిపోయినవి. కొంత పాడు పడినవని తెలుస్తున్నది.

ఏథెన్సు, జనవరి 17: ఫీల్డ్ మార్షల్ సర్ హెరాల్డు అలెగ్జాండరు, బ్రిటిషు నివాసమంత్రి హెరోల్డ్ మాక్మిలను ఇవాళ ఏథెన్సు వచ్చారు.

గ్రీసుకు బ్రిటను కార్మికనాయకుని ప్రయాణం

లండన్, జనవరి 17: గ్రీసులో ట్రేడ్ యూనియన్ పరిస్థితి స్వయంగా తెలుసుకుటానికి గ్రీస్ వెళ్లమని పార్టీలో ప్రధాని ఆహ్వానించగా ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి సర్ వాల్టర్ స్టీవెన్ అంగీకరించాడు.

యుద్ధ ఋణపత్రాలు

బలవంతంగా అంటగట్టడం

పాట్నా హైకోర్టుజడ్జి విమర్శ

పాట్నా, జనవరి 17: పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ మెరిక్ నేవలు సేవింగ్స్ సర్టిఫికేట్లు ప్రచారము విషయములో తీవ్రముగా విమర్శించినాడు. రాజమహాల్ సబ్ డివిజన్ ఆఫీసరు రాయిసాహెబ్ ఆర్ ప్రసాద్ అనే ఆయన సీతారాము భారతీయ, బెనారసిలాల్ భారతీయ అనే యిద్దరు వర్తకులను తాను చెప్పినంతగా నేవల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొననందుకు ప్రాసిక్యూట్ చేయించినాడు. వీరుభయులున్నూ ఒక వెయ్యి రూపాయలకు నేవల్ సేవింగ్ సర్టిఫికెట్లను రెండువేల రూపాయలకు పడ్డిలేని బలూమతి బాడ్జను కొనడానికి సిద్ధపడుచున్నారు. కాని సబ్ డివిజనల్ పదివేల రూపాయలకు చెరి ఒక నేవల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను కొనమని నిర్బంధము చేసినాడు. వారు కొనలేము అని చెప్పుకొన్నారు. మిలటరి కంట్రాక్టుల కింద వారు సరఫరాచేసిన వస్తువుల తాలూకు రికార్డులను ఆయా వస్తువుల ధరలను తెలియజేయనందుకు ఒక క్రిమినల్ కేసును పెట్టినారు. ఆ రికార్డుఅంతా రహస్యము అయినప్పటికిన్నీ కేసు పెట్టినారు. నాన్‌బయిలబుల్ వారంటు జారీచేయించి ఆ యిద్దరిలో ఒకరిని అరెస్టు చేయించినారు. సంకెళ్లువేసి బజారుగుండా తీసుకొని పోయినారు. ఆ తరువాత బెయిల్‌మీద విడుదలచేసినారు ఇదంతా ఆ వర్తకులు పిటీషన్‌లో తెలియజేసుకొన్నారు.

పిటీషనర్లమీద జరగుతున్న గ్రంథాన్ని అంతా రద్దుచేస్తూ జస్టిస్‌గారు ఈవిధముగా చెప్పినారు: "సబ్‌డివిజనల్ ఆఫీసరుకు రాయిసాహెబ్ అనేపిలిచేరు ఉంది. చాలా గౌరవాన్నే సంపాదించినాడు. ప్రభుత్వానికి నమ్మకమయిన సేవకుడు, సమర్థుడున్నూ, సందేహములేదు. అందరు న్యాయాధికారులకుమల్లేనే ఒక లక్ష్యానికి అతడు సేవకుడుగా ఉండితీరవలెను. ఆ లక్ష్యము ఏమిటంటే న్యాయపరిపాలనము. అది అన్నిధర్మాలకన్నా అన్ని అధికారాలకన్నా గొప్పది. ఈవిషయము అతడు మరవకూడదు.

దోషముచేసినవారిని శిక్షించడము ఎంత అవసరమో అధికారులు ప్రజలకు అన్యాయము జరగకుండా రక్షించడమున్నూ అంత అవసరము. ఈ దేశములో మేజస్ట్రీయల్ కోర్టులన్నీ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారుల ప్రత్యక్షపాలనముకు లోబడి ఉన్నవి. తరుచూ న్యాయనిర్వహణము కార్యనిర్వహణము ఒక్కరే చేయవలసి ఉంటుంది ఈ రెండు బాధ్యతలూ నెత్తిన పడినప్పుడు కార్యనిర్వహణముకోసము కోర్టులను లీగల్ వ్యవహారాలను ఉపయోగించుకోకుండా చూచుకోవలెను."

కీ॥ శే॥ రాయచోటి స్వామిరావుగారు

మదనపల్లి, జనవరి 17: నిన్న వ్యవసాయశాఖ జెడ్పీడైరెక్టరను రాయచోటి స్వామి రావుగారు హృద్రోగమువల్ల మదరాసు రాయపేట ఆసుపత్రిలో మరణించినరనియు తెలుపుట కెంతియు చింతిల్లుచున్నాము. రాయలసీమకును, కోయంబుత్తూరు, టిన్నవెల్లి జిల్లాలకును మెట్టపైన్యముల కొనుగోలుకై స్వామిరావుగారు 1943 సం॥ లో సింధుకు వచ్చిరి. వీరు ధియసాఫికల్ హైస్కూలు, పాఠశాల పాలవర్గములో సభ్యులుగానుండిరి. వీరి గౌరవార్థము ఈ సంస్థలు మూయబడెను నేటి ఉదయము పాఠశాలలోను, కళాశాలలోను జరిగిన సభలో స్వామిరావుగారి మరణమునకు అనుతాపము వెల్లడింపబడెను. హెడ్‌మాస్టరు సుబ్బారావుగారును, కే సుబ్బరామప్పగారును మాట్లాడిరి. (స్వ. వి)

ట్రేడ్ యూనియన్ ప్రముఖులను వెంటతీసుకుపోవచ్చును. లాస్కీగారిని చేర్కొంటున్నారు.

"స్టాలిన్ టాంక్"

రష్యన్ రంగంలో ప్రయోగం

లండను, జనవరి 17: తూర్పు రంగంలో రష్యనులు నరికొత్త రకం టాంకును ఉపయోగిస్తున్నారని జర్మను రేడియో ప్రతినిధి ప్రకటిస్తున్నాడు. ఇది మహా భారీ ప్రమాణం గల "స్టాలిన్ టాంకు." ఈ టాంకుపై వున్నంత బ్రహ్మాండమైన ఫిరంగి ఏ ఇతర టాంకుపైనా ఇంతవరకు కనబడలేదు.

కాంగ్రెసును బలపరుప వలెను

విద్యార్థులకు మహాత్ముని హితవు

వార్ధా, జనవరి 17: అ. భా. విద్యార్థి కాంగ్రెసుకు రెండవ శ్రీ ప్రహ్లాద్ మెహతాగారు నేడు మరల మహాత్ముని దర్శనము గావించిరి. మెహతాగారడిగిన ప్రశ్నలకు మహాత్ము డొసంగిన సమాధానములు:

మెహతా: ప్రస్తుత సమయమున విద్యార్థులును, కాంగ్రెస్ వారులును ఏమిచేయవలెను?

గాంధిజీ: స్వాస్థ్యమైనంతత్వరలో స్వాతంత్ర్యము సాధించుటకు వారు సాధనోపాయము లరయవలెను. దీనిగా నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుటకు పూనుకొనవలెను.

మెహతా: కాంగ్రెసును బలపరుచుటకు విద్యార్థులేమి చేయవలెను?

గాంధిజీ: విద్యార్థులు కాంగ్రెస్ ఉద్దేశ్యములతోను, ఆశయములతోను ఏకం కావలెను. దాసిలోనంతర్భాగముగానుండి విదేశ పరిపాలనమును ప్రతిఘటించుటకు పోరాటము సాగింపవలెను.

మెహతా: విద్యార్థులకు ప్రత్యేక సంస్థ యుండవలెనా? లేక వారు తమకు యిష్టము వచ్చిన రాజకీయ పక్షముల వారితో చేరవలెనా?

గాంధిజీ: ఏదియుక్తమో, తమ సంస్థకు యేది లాభమో విద్యార్థులు నిర్ణయించుకొనవలెను. ఇతర సంస్థలలో చేరుట నిష్ప్రయోజనమని అనుభవమువల్ల తెలియవచ్చినయెడల, ఆ సంస్థలలో చేరుట మానవలెను. విద్యార్థులు భిన్నాశయప్రేరితులగు తోడి విద్యార్థులను దూషింపరాదు. ఐకమత్యానికి వారు కాంగ్రెసును బలపరుపవలెను నిరాడంబరముగా సేవచేసి, స్వ

మద్రాసు రేసులు

1944 – 45

20-1-1945 శనివారము

ది ట్రేడ్సు కప్

ది కలకత్తా కప్

వధువు కావలెను

"బొంబాయిలో ఉన్నతపదవిలోనున్న రూపురేఖలు గం 33 సంల నియోగిబ్రాహ్మణునకు రూపవతి యగు యువతి ద్వితీయవివాహమునకై కావలెను. వివరములకు.-దాక్సు నెం 91 రు.

C/o "ఆంధ్రపత్రిక" మద్రాసు.



నేషనల్ బోకేటెడ్ లెక్కం పౌడర్

ది న్యాషనల్ ట్రేడింగ్ కంపని, బొంబాయి, 3.

ఆంధ్ర & దక్షిణదేశాలకు యేజంట్లు: కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

7,000 నయమయినవి

టాన్ సినాల్

TONSINOL

గొంతు కండలకు (టాన్సిల్సు)

కత్తి కోతలే నిమంధు

40 దినములకు రు. 9, 20 దినములకు రు. 5 పోస్టుఖర్చులు వేరు.

టాన్ సినాల్ అన్నిచోట్ల దొరకును.

టాన్సినాల్ లేబరేటరి,

53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

బ్రాంచి: 2/15, వీరపెరుమాళ్ వీధి, మైలాపూరు.

ఆర్.సి

R.C

యింగువ

Asoka FOUNTAIN PEN INK

అశోకా ఫౌంటన్ పెన్ ఇంకు

రత్నా టాయిలెట్ వర్క్స్

3, శీనయ్య ముదలి వీధి GT మద్రాసు

అమ్మకము

పెద్ద కంజీవరం, యేకాంబరసన్నిధి నెం 47 రు యిల్లు అమ్మబడును. వివరములకు, 5/1, చంద్రబాగన్ కాలనీ, ఎడ్వర్డు యెలియట్సురోడ్, మైలాపూరు, మద్రాసు

ప్రకటన

గద్వాలలో యిప్పుడు మలేరియా జ్వరము ఎక్కువగా యుండుటవల్లనూ, మరియు యుద్ధమువల్ల కలిగిన పరిస్థితులను బట్టియూ, ఈ సంవత్సరము గద్వాల జాతర స్థానీయులకొరకు మాత్రమే జరుపబడుచున్నది. కనుక యిందుమూలముగా తెలియజేయునదేమనగా:-ఈ సంవత్సరము ఎవ్వరు గాని జాతరకు వచ్చు శ్రమ తీసుకోనవుసరములేదు.

సయ్యద్ ఫాయక్ హుస్సేన్,

గద్వాల సంస్థాన్ కార్యదర్శి.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

దిగువ అయిటములు 1-4-1945 మొదలు ఒక సంవత్సరము వరకు సరఫరా చేయుటకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే 25-1-1945 గురువారము సా॥ 3 గం॥లవరకు పేర్వేశుగా సీలుచేసిన టెండర్లు తీసికొనబడును.

1. చింతాద్రిపేట, అయ్యామొదలిస్ట్రీటులోని, మధ్యాహ్న భోజనకేంద్రమునకున్ను, పిట్టీలో ఉత్తరం, దక్షిణం రేంజీలయందు తెరవబడు యింకా రెండు కేంద్రములకున్ను, ఆహార సామానులు స్టోరు సప్లయిచేయుట.

2. మధ్యాహ్న భోజన కేంద్రములకు కూరగాయలు సప్లయిచేయుట.

3. స్కూళ్లకు మహమ్మదీయ బాలికలను తీసికొని పోవుటకు యెద్దుబండ్లను సప్లయి చేయుట.

ప్రతి టెండరు నిర్ణీతఫారములో పంపవలెను. 1-వ అయిటముకు రు 300/-లన్ను 2, 3 అయిటములకు ఒక్కొక దానికి రు 200/-ల వంతునయిన్నూ కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రసీదును ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. టెండరుతో నగదు గాని కరెన్సీ నోట్లుగాని పంపినచో తీసికొనబడవు.

టెండరుచేసిన సామానుల మచ్చు, పెద్ద తెల్ల సీసాలలో 3/4 వంతు వరకు నింపి సీలుచేసి పంపవలెను.

ఏ కారణములు నిరూపింపకయే తక్కువ టెండరును గాని మరియే యితర టెండరును గాని నిరాకరించుటకు కమీషనరుగారికి అధికారము కలదు. కమీషనరు గారు అవరమని తలంచినట్లుగా కంట్రాక్టు మొత్తముగా గాని, భాగములుగా వేరుచేసి గాని యివ్వవచ్చును.

టెండర్లు పరిష్కారము కాకమునుపే యే టెండరుదారైనను తన టెండరును వుపసంహరించుకొనే యెడల, అతని డిపాజిటు మొత్తము కార్పొరేషనువారు స్వాధీనపరచుకొనెదరు.

ఏవయినా మిగతా వివరములు తెలిసికొనదలచిన యెడల మద్రాసు కార్పొరేషన్ యెడ్యుకేషనల్ ఆఫీసరుగారినుండి తెలిసికొనవచ్చును.

టెండరు ఫారములు, షెడ్యూలు వగయిరా పైన తెలిపిన వాటిలో ప్రతి టెండరు కాపీకి రు 3/-ల వంతున యెడ్యుకేషనల్ ఆఫీసరుగారివద్ద చెల్లించి తీసికొనవచ్చును రివజాబిల్డింగ్సు.

11-1-1945. } జే. పి. ఎల్. మేనాయ్, కమీషనరు.

సెలెక్టు హోటల్

మదరాసు, పి టి నెం 9 లింగిచెట్టివీధి యందు. (హైకోర్టు యెదురుగా) ఆధునిక సౌకర్యములుగలిగిన మంచి గదులు. వ్యాపార సౌకర్యములు, బ్యాంకులు, హైకోర్టు మొదలైన వాటికి దగ్గరగా వున్నది. సరసమైన చార్జీలు

హిందూబాలికలకు బండ్ల సౌకర్యం

కార్పొరేషను తీర్మానం

మదరాసు, జనవరి 17: మదరాసు కార్పొరేషను సంఘము ప్రత్యేక సమావేశమునందు నిన్న సాయంకాలం ముస్లిమేతర బాలికలను పాఠశాలలకు గొంపోవుటకు బడ్లు ఏర్పాటు చేయవలెనని, అందుకుతగిన ఖర్చును బడ్జటులో యేర్పాటు చేయవలెననియు తీర్మానించబడెను. టి. జి. లక్ష్మణస్వామిగారు తీర్మానమును ప్రతిపాదించుచు, యెండలో చిన్న బాలికలు తారురోడ్లపై నడవలేపోవుట కష్టమనియు, ముస్లిము బాలికలకు బండ్లు ఏర్పాటుచేసిన కార్పొరేషను హిందూ బాలికలకుగూడ యేర్పాటు చేయవలెననియు, ప్రజాహిత పక్ష పక్షపాతం చూపరాదనియు తెలిపిరి. ఎ. రాజగోపాలనాయుడు, డి. కె. కన్నప్పరు, ఆదికేశవులు నాయకరు, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు, ఎ. ఆర్. వి. ఆచారిగార్లు తీర్మానమును బలపరచుచు ఉపన్యసించిరి. ఎన్. గోపాలమీనవుగారు, ముస్లిము బాలికలు తగిన సంఖ్య రానందున వారికి ప్రత్యేకసౌకర్య మొసంగబడెననియు, వారిలో పర్దాపద్ధతి పోవలెననియు చెప్పిరి.

డా॥ సి. నియంతుల్లాగారు తీర్మానాన్ని ఎదిరించుచు, నిర్బంధ ప్రాథమిక విద్యావిధాన మనుసరించినపుడు 1930 లో కార్పొరేషను ముస్లిము బాలికలకు బడ్లు ఒసంగెనని వాగ్దానం చేసెననియు, పర్దా పద్ధతి ముస్లిముల మతవిధికనుక పోదననియు, హిందూ బాలికలకు బండ్లు యిచ్చినచో బాలురకుగూడ యివ్వవలసి యుండునని యు, గోలెడు ఖర్చగును, కనుక ఆగి కరింపరాదని రి. టి చుంగల్వరాయరు, అబ్దుల్ హమీదుఖానుగార్లుకూడ తీర్మానము నెదిరించిరి. వోటునకు పెట్టగ అధికసంఖ్యచే అమోదించబడెను.

(ఈ తీర్మానం డా॥ నియంతుల్లాగారు మేయరగ నున్నపుడు రిక్విషను సభలో ప్రవేశపెట్టగా క్రమవిరుద్ధమని త్రోసివేయబడెను. దానిపై లక్ష్మణస్వామిమదల్యారు కోర్టులో దావావేసి, ఓడిపోయిరి)

గ్రాము సర్వీసులగూర్చియు, ఎం. ఎన్. రాయిగారిని సన్మానించాలను తీర్మానములు రెండు చర్చింపుటకు సమావేశపరుపబడిన సభలలో తగిన సంఖ్య సభ్యులు లేనందున సభలు జరుగలేదు.

కల్లుదుకాణాలు తిరిగి తెరచుట

ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు కావాలి కనుక

మదరాసు, జనవరి 17: ప్రభుత్వంవారు సేలం, ఉత్తరఆర్కాడు, చిత్తూరు, కడప జిల్లాలందు కల్లుదుకాణాలను 1945 ఏప్రిలు 1 వ తేదీనుండి తెరచుటకు నిశ్చయించి అందుకు కారణాలను యీ దిగువ రీతి ప్రకటించుచున్నారు:—

మదరాసు మద్యనిషేధచట్టము 1943 లోనే రద్దుచేయబడి పైనాల్గుజిల్లాలలో కల్లుదుకాణములు 1944 జనవరినుండే తెరచుటకు నిశ్చయింపబడెను. కాని కల్లు సారాయిపరకు వెంటనే సప్లయిచాలనందునను, వ్యాపారంపై నిషేధం తొలగించినచో దొంగవ్యాపారనేరాలు తగ్గిపోవునని తలంచియు, వెంటనే దుకాణాలు తెరవలేదు. మద్యనిషేధంలో ప్రజలకుత్సాహం క్రమేణ తగ్గిపోయి, హానికర మగు దొంగసారాయి ప్రజలకు లభించుచున్నది. దొంగవ్యాపారం నేరాలు మద్యనిషేధానికి పూర్వంకన్న ఎక్కువయినవి. దుకాణాలు తెరవకుండుటకు ప్రత్యేకకారణా లేమి కనబడవు. ఇపుడు సారాయి సప్లయిగలదు. యుద్ధానంతరం స్కీములకు అధికంగా డబ్బు కావాలి. కనుక యిపుడు కల్లుదుకాణాలు తెరచుటకు నిశ్చయించిరి. పైనాల్గుజిల్లాలలో దుకాణాలవలన సుమారు రూ 58 లక్షలు సాలీనా వచ్చును. అవసరమయినచో దుకాణాలకుత్తి తిరిగి వేలంవేయబడును. తిరిగి వేలా వేయుటవలన కొట్టుపన్ను వాఘను యివ్వబడును.

ప్రత్తిగింజల రవాణా

ప్రభుత్వంవారు యిటు ప్రకటించుచున్నారు: చన్నరాష్ట్రము నందు మొత్తంపై ప్రత్తిగింజల లోటయినందున, బయటకు ఎగుమతిని నిషేధించి, ఇతర రాష్ట్రములనుండి దిగుమతి యేర్పాటు చేయబడుచున్నది. సరకు అవసరంగా రవాణా జరుగకుండుటకై రోడ్లపై ఏర్పాటు చేయబడెను.

1 వ జోను-విశాఖపట్నం, తూ. గోదావరి, ప. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలు.

2 వ జోను - కర్నూలు, బళ్లారి, అనంతపురం, కడప, నెల్లూరు.

5 జోను స్వయం సమృద్ధిగాఉంది. కనుక దిగుమతి ఎగుమతులుండవు.

2 వ జోనులో సరకు అదనంగలదు. అందు బళ్లారిజిల్లానుండి మాత్రమే 3 వ జోనుకి ఎగుమతి చేయబడును.

కమ్యూనిస్టులపై ఆంక్ష

శ్రీమతి సరోజిని ఖండన

మదరాసు, జనవరి 18: "కాంగ్రెసు అఖిలభారతసంస్థ, అందరు భారతీయులకు సంబంధించిన జాతీయసంస్థ. భారతజాతికి స్వాతంత్ర్యం సంపాదించుటకు అందరి సహకారం దూడదీసుకొని పనిచేయవలసిన రాజకీయసంస్థ. కాని అన్ని పార్టీలలో నొక పార్టీవంటిదికాదు. దాని ఆదర్శమునందు సంతకంచేసి సభ్యులయిన ప్రతివారు అందందరగును. వారికి స్థానంలేదని చెప్పడానికి వీలులేదు." అని శ్రీమతి సరోజినీనాయుడుగారు నేడుదయం మదరాసు పత్రికాప్రతినిధుల సభయందు ప్రసంగించుచు తెలిపెను.

కమ్యూనిస్టుగూర్చి ఆమె తెంగాలలో గానించిన ప్రకటన తొందరపాటుగ్రస్తమయినట్లు లేదు దానిపై అనేకవ్యాఖ్యలు వచ్చినవి. కనుక బాధ్యతగల కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యురాలగు తాను ఇట్లు చెప్పుచున్నట్లు ప్రకటించెను.

"ప్రస్తుతం కాంగ్రెసుసంస్థప్రభుత్వంచే నిషేధింపబడినది. పనిచేయడంలేదు. ప్రతి రాష్ట్రంలోను "అదుపాటు కమిటీలు" తాత్కాలికంగా పనిచేయుటకు ఏర్పడుచున్నవి. అందు ప్రతివారికి ప్రవేశముండవచ్చును. పనిచేయదలచిన ఎవరిని అందుండి నిషేధింప వీలుండదు. కాంగ్రెసు సంస్థపై ఆంక్ష తొలగగనే, అది పనిచేయునపుడు, యీ తాత్కాలికసంస్థలు అంతరించును. కమ్యూనిస్టులుగాని తదితర పార్టీలుగాని కాంగ్రెసులో చేరరాదని, కాంగ్రెసుసంస్థయే తీర్మానించ అధికారం గలదు. గాని ప్రస్తుతం వ్యక్తులెవరూ కమ్యూనిస్టులను వారించుటకాంగ్రెసు నిర్మాణప్రకారం వీలులేదు. ఈ స్వల్పవిషయం అర్థంకాక పోవడం చిత్రంగా నుంది" అని సరోజినీదేవి అనెను.

కమ్యూనిస్టులు కాంగ్రెసుసంస్థప్రతికూలంగా ప్రచారంచేసి కాంగ్రెసు గౌరవమునకు భంగం కలిగించుచున్నారు అది కాంగ్రెసుకి హానికరం కాదా! కాంగ్రెసువాదులు వారితో కలసి యెట్లుపనిచేయగలరని అడుగగా "దోమలు మనను హింసించలేదా, వాటిని గాంచి పారిపోదుమా! కమ్యూనిస్టుబాధ దోమల బాధగ నెంచవచ్చు. దానికి విరుగుడులున్నవి. అంతేగాని కాంగ్రెసువంటి మహాసంస్థ కమ్యూనిస్టులకు భయపడుతుందని నే ననుకోను" అని సరోజిని తెలిపెను

ఎట్లు పొత్తు కుదురును

కమ్యూనిస్టు బ్రిటిషు సామ్రాజ్యానికి తోడ్పడుచున్నారు. యీ యుద్ధం ప్రజాయుద్ధం అంటున్నారు. కాంగ్రెసు సామ్రాజ్యపుయుద్ధం అంటున్నది. పరస్పర విరుద్ధ భావాలు గలవారికి ఎట్లు పొత్తు కుదురుతుందని, వేరొక రడుగ "పత్రికలు యుద్ధవార్తలు ప్రకటించు యుద్ధానికి బ్రిటిషు సామ్రాజ్యానికి తోడ్పడలేదా యని ఆమె మరుప్రశ్న వేసెను. కమ్యూనిస్టులు మంచి ప్రజాసేవచేస్తున్నారనెను. కాంగ్రెసును బిర్లాలు కొనేసారని ఆమె రికార్డు పత్రికలు వ్రాసినూటలో ఎంత అర్థముంటో కమ్యూనిస్టులను ప్రభుత్వం కొనేసిందనడం అంత అర్థంగలదేమో యనెను కాంగ్రెసులో అన్ని సంఘాలు వర్గాలు చేరాలనియు, అందరికి రక్షణయొసంగగల సంస్థ కాంగ్రెసేనని అందరు భావించాలనియు, అందరి ఆదర్శం దేశస్వాతంత్ర్యం కనుక అది అందరి సహాయంతో చేయరాదా కాంగ్రెసు రద్దయినా ఫరవాలేదనియు సరోజినీదేవి తెలిపెను.

తిరిగి మంత్రిత్వర్గము లేర్పడినచో (కొయలిషను) జాతీయ మంత్రిత్వర్గములే గాని, కాంగ్రెసు మంత్రివర్గము లండనేవని వేరొక ప్రశ్నకు బదులు చెప్పెను.

"ఆంధ్రుల కోడలవయినందున, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం లేనందుకు చిన్న బుచ్చుకోలేదా" యని వేరొకరడుగ స్వాతంత్ర్యం లేదను చిన్నతనం ఒక్కటి తప్పితే యింకే చిన్నతనం తకు లేదని సరోజిని తెలిపెను స్వాతంత్ర్యం వచ్చినాక భాషా రాష్ట్రాలు రాగలవనెను.

దుర్గాబాయిగారు వందనము లర్పించిన పిమ్మట, అల్పాహారముల విందుతో సభ ముగిసెను.

త్యాగరాజ ఉత్సవాలు

కల్యాణదుర్గం

ఈ 13, 14 తేదీలందు దివ్యజ్ఞానాశ్రమంలో శ్రీ ప్రెబ్బలి రామయ్యగారి అధ్వర్యాన వైభవంగా త్యాగరాజమహోత్సవాలు జరిగినవి. శ్రీ హిందూపురం వెంకటాచార్యులు, శ్రీ రాయదుర్గం నారాయణస్వామిగార్లు జంత్ర గ్రంథములందు పాల్గొన్నారు. హరిదాస్ వెంకటరమణస్వ, శ్రీ వెంకటాచారిగారి శిష్యులు శ్రీ తిమ్మరసింహశాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు. ప్రెబ్బతి పోబయ్యగారు అతిథులను సత్కరించారు.

సింగరేణి కాలరీసు

ఈ 8, 9, 10 వ తేదీలలో త్యాగరాజమహోత్సవాలు జరిగినవి. శ్రీ కోటమర్తి శివరామశాస్త్రిగారి హరికథా కాలక్షేపం, శ్రీ శిష్ట్లా జానకిరామశాస్త్రి, శ్రీ మదీపొండ రామమూర్తిశాస్త్రిగార్ల ఉపన్యాసాలు జరిగినవి. శ్రీ శిరుముక్కల పద్మావతీసమేత గానసభ జరిగింది. మూడవ రోజు శిర్వత్ పరిషత్సభ జరిగింది. శ్రీ హరిరామలింగశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

హిందూపురం రైతు మహాజనసభ

ఈ 14 న హిందూపురం నిమ్మకంపల్లి వద్ద అణ్ణయ్యపురంలో హిందూపురం వ్యవసాయాభివృద్ధి కమిటీ, అండ్, ఫార్మర్స్ కో ఆపరేటివ్ సొసైటీవారి ఆధ్వర్యాన సంక్రాంతి ఉత్సవాలు జరిగినవి. శ్రీ జైపాని సూర్యనారాయణ శ్రేష్ఠిగారు అన్నదానం చేశారు. ఈ సందర్భంలో, ఆ సాయంత్రం రైతుమహాజనసభ జరిగింది. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. సుబ్బారావుగారు ప్రస్తుత రైతు స్థితి నిచక్కగా వివరించారు. రైతులు సంఘాలుగా తయారైనగాని తమ చిక్కుల్ని పరిష్కరించుకోలేరనీ, ప్రజలోటికి జీవనాధారంచూపే రైతు నేడు చాలా ఆధోగతిలో పడ్డాడనీ తెలిపారు. ఇట్టి సమావేశాలద్వారా తన కష్టాలను ప్రభుత్వానికి తెలుపుకొని, రైతుసంఘంలో బలవంతుడు కావాలని తెలియజేశారు. రైతులు చెట్లను విరివిగా పెంచాలని ప్రబోధించారు. శ్రీ కే. వి. శేషగిరిరావు, శ్రీ మానేపల్లి సంజీవరెడ్డి, శ్రీ జైపాని సూర్యనారాయణశ్రేష్ఠి, శ్రీ లేపాక్షి వెంకటరాయణప్పగార్లు ప్రసంగించారు. అధ్యక్షులు తమ కడపటి ప్రసంగంలో రైతులు ఎరువులవిషయమై శ్రద్ధ తీసుకోవాలనీ, స్వయంగా తయారు చేసుకోవాలనీ, ప్రతి గ్రామంలోను నూనెగానుగలను ఉంచుకొని కావలసిన శనగపిండిని తయారుచేసుకోవాలని అన్నారు.

తీర్మానాలు

ఈ తాలూకాలో శనగపిండి ప్రస్తుతం దొరకక, ఎక్కువగా బ్లాకుమార్కెటు జరుగుచున్నదనీ, ఈ విషయం ప్రభుత్వవారు గమనించి ఈ పిండిని ఒక్కవ్యవసాయశాఖవారి ద్వారానే అమ్మే ఏర్పాట్లు చేయాలనీ, శనగకాయ, బెల్లం, చింతపండు మొదలయిన వాటికి న్యాయమైన ధరల నిర్ణయం చేయాలనీ, బజరు భూముల్లో చెట్లు పెంచడానికి ప్రభుత్వవారు విత్తనాలను సరఫరా చేస్తూ ఎకరానికి 10 రూపాయల 'సబ్సిడీ' ఇవ్వాలనీ, రైతు అనుభవానికిగాను పిల్లిపెసర జనుము మొదలయిన ఎరువుకు సంబంధించిన పైర్ల విత్తనాలను ఒకసారి ఉచితంగా ఇప్పించాలనీ ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు. శ్రీ మానేపల్లి సంజీవరెడ్డిగారి మదనాలతో సభముగిసింది. రాత్రి శ్రీ రంగనాథ ప్రసన్నాలాకసంఘంవారు 'సావిత్రి' నాటకాన్ని ప్రదర్శించారు

ఆంధ్రదేశంలో శివరాజ్‌గారి పర్యటన

అఖిలభారత షెడ్యూల్డ్ జాతుల ఫెడరేషన్ అధ్యక్షులు రావుబహదూర్ ఎన్. శివరాజు బి. ఎ. బి ఎల్. గారు, ప్రధాన కార్యదర్శి పి. ఎస్. భోజరాజుగారు ఆంధ్ర దేశంలో గోదావరిజిల్లాలోనూ, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో ఈ నెల 11-వ తేదీ మొదలు 28-వ తేదీ వరకు పర్యటనం చేస్తారని ఆంధ్రరాష్ట్ర షెడ్యూల్డు జాతుల ఫెడరేషన్ కార్యదర్శి నక్కా చినవెంకయ్యగారు రామచంద్రపురంనుంచి వ్రాస్తున్నారు.

ఒరిస్సా మాజీప్రధాని

ఒరిస్సా మాజీప్రధాని శ్రీ విశ్వనాథ దాసుగారు ఈ నెల 14 సాయంత్రం బరంపురం హరిజనసేవాసంఘ భవనంలో యీ మధ్యనే తెరవబడిన శ్రీ॥ శ్రీ॥ ఎల్లాయి పన్నయ్యగారి శిలావిగ్రహానికి పూలమాలవేసి తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. పన్నయ్యగారి గుణ గౌరవములను వివరించారు. పెద్దమండి హరిజనులు, పురప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

ఫామిన్ కమిషనరుకు శ్రీకాకుళం బాధితుల మెమొరాండం

మద్రాసు రివెన్యూబోర్డు మెంబరూ, ఫామిన్ కమిషనరు అయిన శ్రీ ఎ. ఎఫ్. డబ్ల్యు. డిక్సన్ సి. ఐ. ఇ, ఐ. సి. ఎస్. గారికి శ్రీకాకుళం డివిజన్ తుపాన్ బాధానివారణ కార్యదర్శి మెమొరాండం ఇచ్చారు. ఆమె మెమొరాండంలో-కుపాన్ బాధ, కోస్టల్ మలేరియా, జలోదరం మొదలైన రోగాల బాధ, దురాహారం, అర్ధాకలి, శారీరక దుస్థితి మొదలైన బాధలూ, వాటికి చేయతగిన నివారణలూ ఉన్నవి. డిక్సన్‌దొరగారు అంతా సాకల్యంగా విని సాధ్యమైనంత మట్టుకు సహాయం చేస్తామని అన్నారు.

బి. ఎన్. రైల్వే ఆంధ్రుల ఇబ్బందులు

కటకం, జనవరి 10: విపదానంద మూర్తిగారు ఇలా వ్రాస్తున్నారు:—

బి. ఎన్. రైల్వేలో ఉద్యోగరీత్యా పనులుచేసుకుంటూన్న ఆంధ్రులు షుమారు ఒక లక్షమంది ఉంటారని అంచనా వేసుకోవచ్చు. ఒక్క ఖరగ్‌పూరులోనే ముప్పైవేలమంది తెనుగువారు పనులు చేసుకుంటున్నారు. బిలాసపూర్ రైల్వే కేంద్రంలో ఆంధ్రులు విరివిగానున్నారు. కంపెనీవారు బెంగాలీలకు, హిందూస్థానీలకు ప్రాథమిక పాఠశాలలు నడుపుతున్నారు. ఈ కేంద్రం ఆంధ్ర సంఘంవారు 8-10-43 మొదలు 60 మంది బాల బాలికలతో ఒక పాఠశాల నడుపుతున్నా అది అధికారుల దృష్టిలోపడలేదు. రైల్వే అధికారులు ఈ స్కూలును తమ ఆధీనంలోకి తీసుకొని నడపటం కనీసధర్మం.

ఖరగ్‌పూరు కేంద్రంలో ముప్పైవేల మంది తెనుగువారున్నప్పటికి, కంపెనీవారు నడుపుతున్న వైద్యశాలలో తెనుగు భాష తెలిసిన డాక్టరుగాని మంత్రసానిగాని లేరు. తెనుగుభాష తప్ప ఇతరభాష తెలియకపోవటంవల్ల ముఖ్యంగా స్త్రీలు చాలా యిబ్బందులకు లోనౌతున్నారు. రైల్వే అధికారులు, అక్కడ తెలుగు తెలిసిన ఒక డాక్టరని, మంత్రసానిని త్వరలోనే నియమించి ఖరగ్‌పూర్ ఆంధ్రుల ఇబ్బందుల్ని తొలగిస్తారని ఆశిస్తున్నాను.

టెండరు నోటీసు

విజయనగరం మ్యూనిసిపల్ వనరుల డిపోకు 1945-46 సం॥ అనగా 1-4-45, మొదలు 31-3-46 తో అంతమయ్యే సంవత్సరమునకు కావలసిన వరిగడ్డి, చిట్టి తవుడు, పులుపులు, నార, ఆముదము. పూటీలు, రేకులు, యినుపయిరుసులు వగైరా సామానులు సరఫరాచేయుటకు టెండర్లు తే 31-1-45 దీ వరకు కోరబడుచున్నవి.

2. సదరు మ్యూనిసిపల్ ఆయుర్వేదవైద్యశాలకు తే 31-3-46 దీతో అంతమయ్యే సంవత్సరమునకు కావలసిన ఆయుర్వేద మందులు సరఫరాచేయుటకు టెండర్లు తే 31-1-45, దీవరకు కోరబడుచున్నవి.

ఇతరవివరములు సదరు మ్యూనిసిపల్ హెల్తాఫీసులో తెలుసుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, విజయనగరం. 15—1—1945. } వై. గురురెడ్డి, మునిసిపల్ కమీషనరు.

నోటిఫికేషన్

డిపార్టుమెంటు ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు, మదరాసు.

1943 మద్రాసు సిల్కుకంట్రోలు ఆర్డరు క్లాజు 3 (VII) క్రింద ప్రచురితము.

కొల్లేగల్ సదరన్ యెక్స్టెన్షన్,

గవర్నమెంటు సెంట్రల్ సిల్కు డిపో యందు 1945 జనవరి 25-వ తేదీయన్ను అవసరమైనచో దరిమిలా రోజులలోనున్న ప్రతిరోజు 12 గం॥లకు ఆరంభించి, ముడి సిల్కు బహిరంగవేలంలో అమ్మబడును. అమ్మకపుమరతులు, అమ్మకమునకు లభ్యమగు సిల్కు మొత్తము, కొల్లేగల్ సెరికల్చరల్ ఎక్సటెన్షన్‌గారినుండి తెలిసికొనవచ్చును

ఏ. ఖలీలి,

కంట్రోలరు. (డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు మదరాసు).

నోటీసు

మద్రాసు, స్మాల్ కాజ్ కోర్టు.

దావా నెం. 8699 ఆఫ్ 1944.

వాది:—కే. సుబ్బరామరెడ్డి.

ఎదిరి

ప్రతివాది—అంకినపల్లె అంకిరెడ్డి.

అంకినపల్లె అంకిరెడ్డికి, నుండెయుడికల గ్రామము, ఉదయగిరితాలూకా, నెల్లూరు జిలా.

వి. కొండప్పనాయుడు పేర 15-10-41 తేదీ నీవే వ్రాయబడి, వాదిపేర సదరు కొండప్పనాయుడు చే 2-10 44 తేదీ యెండార్సు చేయబడిన ప్రామిసరీనోటు తాలూకు బాకీ రు. 507-8/-లు రాబట్టుకొనుటకు వేయబడిన పై దావా 24-1-1945 తేదీకి శ్రీధర్ జ్జీగారియెదుట విచారణకై వాయిదా వేయబడినదనియు, ఆరోజు నీవు కోర్టులో హాజరుకానిపక్షమున నీ పరోక్షమున దావా పరిష్కరింపబడుననియు, యిందుమూలముగా తెలియపరచునదనైనది.

సి. వెంకటరంగయ్యట్టి, వాదితరపు అడ్వకేటు.

ప్రకటన

మునుకుళ్లగ్రామ కాపురస్తుడు చామర్తి నరసింహాచార్యులు, షుమారు ఒక సంవత్సరం క్రింద చనిపోయినాడు. ఆయన తాలూకు యీ దిగువ వుదహరించిన ఆస్తి అయిన భార్య అయిన చామర్తి లక్ష్మీనరసమ్మకు Widows Estate గా సంక్రమించినది. తేటు నరసింహాచార్యులకు ఇద్దరు సోదరులు మాక్లయంట్సు 1 చామర్తి నాగయ్య 2 యీశరభయ్య 3 యీరత్తయ్య 4 యీ వెంకయ్య లక్ష్మీనరసమ్మ తదనంతరం ముఖ్యవారసులయివున్నారు. మాక్లయంట్సను నష్టపర్చి తాను అక్రమపులాభం పొందవలెననే దురుద్దేశ్యముతో సదరు లక్ష్మీనరసమ్మ లేటు నరసింహాచార్యులు తాలూకు యీ దిగువ స్థిరాస్తి అన్యాక్రాంతము చేయవలెననే ప్రయత్నములోనున్నట్టు మాక్లయంట్లకు తెలియవచ్చినది. అన్యాక్రాంతము చేయుటకు లక్ష్మీనరసమ్మకు యెట్టి హక్కు లేదు. యెవరైన ఆవెవల్ల సదరాస్తికి క్రయములగయిరాలు పొందియెడల నష్టపడుదురని యిందుమూలముగా తెలియ పర్చడమయినది.

మునుకుళ్ల గ్రామములోని ఆస్తి వివరం:-

పట్టా	చేను పేరు	యా.	సెంట్లు
37	ఇంటివెనక పెరడు	0	75
37	రాయనపాటి చేను మెరక	9	40
37	బచ్చిరెడ్డిచెర్వు కొమ్ముచేను	4	00
32	ధర్మచెర్వు ముందుచేను	28	00
42	పట్టా వాగు పంపు పల్లం జమీందారి చాకలి యీనాం పల్లభూమి 1-50 గవర్నమెంటు యీనాం పల్లం 1-00	2	50

బెజవాడ, 1-1-1945 } కె. జగన్నాథరావు, బి. ఎ. బి. యల్.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములు

ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగివేసారేవారు.

కాని యిపుడో

స్వస్తికా బ్రాండ్ బండ్ల టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

లోకప్రసిద్ధిపొందిన

వి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు నళ్యం

R S సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.

తయారించేవారు } వి. వి. రాజన్ అండ్ కంపెని, అర్కోణం Arkonam, N. A. Dt

ఆకస్మిక శైత్యములు

మీ ఊపిరితిత్తులను చెరచును

మీకు త్వరగా శైత్యము చేయునా? మీరు గొంతుబొంగురు, పడిసెన్లు, శైత్య భారములచే బాధపడుచుందురా? అట్లయిన పెప్సును పుచ్చుకొనుట మరువకండు. ప్రఖ్యాతిగాంచిన యీ క్రిమి సంహారక ఆఘ్రాణ గుళికలు శైత్యమును అతి త్వరగాపోట్టను ఇన్‌ఫ్లుయంజా, రొమ్ముపడిశము, న్యూమోనియా మొదలగు బాధలను అరికట్టును

పెప్సు మీనోటిలో కరిగి, ఆమ్యోత్పత్తిని ఔషధసారములను పుట్టించును. అవి మీ శ్వాసతో కలసి ఊపిరితిత్తులలోనికి చొచ్చుకొనిపోయి, వక్రిములను రూపుమాపును.

పెప్సులోని కలుపైన సారము పద్రవముగా నుండుటకు, పెప్సుబిళ్లలను గ్లాసునీళ్లలో ప్యాలంగుచేసి మైసములో సీలుచేయబడినవి. ప్రతి ప్యాకెటిలో ఒక విరదా సూచియున్నా, దాదివిరము ముఖ్యమైన భాషలలో ముద్రించిన కరపత్రములు వుండును.

ఏజంట్లు:—మెస్సర్సు దాదా అండ్ కో., పి. టి., మద్రాసు.

పెప్సును నేవింపుడు.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నరసాపూర్ – అంతర్వేదిలో లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవము

అంతర్వేదిలో లక్ష్మీ నరసింహస్వామివారి రథోత్సవ సందర్భమున నరసాపూరునకు ప్రయాణము చేయు యాత్రికుల సౌకర్యార్థమై, యుద్ధ పరిస్థితులవల్లను, పరిమితమైన బండ్ల స్వీసు వల్లను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు ప్రత్యేక వసతులు చేయజాలరు.

మామూలు బండ్ల సర్వీసులో లభ్యమగు స్థలము వరకు సరిపోవు టిక్కెట్లు జారీచేసిన తరువాత బుకింగు నిలిపివేయబడును గాన, ప్రజలు తమ మంచి కొరకే నరసాపూరునకు ప్రయాణము చేయవద్దని కోరబడుచున్నారు.

A broad smile

పురుషుని ముఖ మీది ఆ చిరునవ్వు, వ్యాపారంలో ఆకని విజయము, సంతోషము, సాంఘిక సాంసారిక సౌఖ్యములకు ప్రతిబింబము. ఇన్నీ శరీరపటుత్వం వల్లనే సాధ్యమగును. వ్యాధి, అవివేకం, అమితలోలత్వం మొదలైనవాటివల్ల మీలో ఆ పటుత్వంతగ్గి, జీవితం భారంగా తోచినప్పుడు శుక్రసంజీవన్ సేవింపుడు. అది ఆదర్శనీయమైన ఔషధీకృతమగు బలవర్ధకాహారము. అది నరములను బలపరిచి, గుండెను చక్కపరచును. క్రొత్తరక్తమును పట్టించి, కండరములను పెంచును. మంచి శరీరపటుత్వము ధాతుపుష్టి చేకూర్చును.



వెన్నెముక ఆరోగ్యం దాతుపుష్టికి ముఖ్యమైనది.

శుక్రసంజీవన్ వెన్నెముకలోను, మెదడులోను నరములను బలపరిచి, దేహములోని అన్ని భాగములను జీవశక్తి త్వములను కలుగజేయును.

SUKRASANJIBAN
BUILDS YOUTHFUL HEALTH

ASTANGA LAVAN
అష్టాంగలవణము ఆజీర్తిని పోగొట్టును. అందువల్ల శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగ లవణముగూడ అదిగితీసికొని వాడుడు.

The Adhyaksha —Dr. Jogesh Chandra Ghose, M A, Ayurved-sastri, F C S (London), M C S (America), formerly Professor of Chemistry, Bhagalpur College.

సాధన ఔషధాలయ – ధర్మవరం.

యింకెగా అంతటను పరిశములలోను బ్రాంచీలు, యేజన్సీలు కలవు. మరియు 17-ఏ, బ్రాడ్వే, మదరాసు. : 115, శాంతిపేట, మైసూరు.

వజ్రాలు ప్రెసిడెన్సీ & సంస్థానములకు సోల్ యేజంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు, కెఎల్ (కంటూరుజిల్లా)
మద్రాసు సర్కిలు - 81.ఏ, జనరల్ పాటర్సురోడు.

వజ్రములు
సురజ్‌మల్స్
313, ఎస్‌ప్లనేడ్ * మద్రాస్.

ఈ నిస్పృహ అంతమొందాలి

ఆంధ్రమహిళాసభ త్రైవార్షికోత్సవం: శ్రీమతి సరోజినిదేవి హితవు

చెన్నపురి, జనవరి 18: "నూలు వడకడం, ఖద్దరు కట్టుకోవడం, హిందీ నేర్చుకోవటం మంచిదే కావచ్చు. అయితే ఇవే జాతిని ముందుకు తీసుకుపోవు. మనలో ఉండే చిన్న తగూలను న్యాయంగా పరిష్కరించుకోవాలి అన్న మనోబలమూ, సంకల్పదీక్షా ఉంటేనే భావికరాలవారు మనను మరచిపోరు మన వ్యక్తిగత, శాఖా పరిధులమైన విభేదాలు సమయజేసుకున్నపుడే కళాత్మకంగా పెనవేసుకొన్న దాస్యపాశాలను తెంపుకోగలుగుతాం. ప్రస్తుతం దేశంలో వ్యాపించియున్న నిస్పృహ అంతమొందాలి. స్వతంత్ర అరణకాంతుల కాంచగలుగుతాం. స్వేచ్ఛ భానూదయాన్ని చూడగలుగుతాం." అని శ్రీమతి సరోజినీదేవి నిన్న సాయంత్రం వి. పి. హాలులో జరిగిన చెన్నపురి ఆంధ్రమహిళాసభ త్రైవార్షికోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ చెప్పింది.

హాలు జనంతో నిండిపోయింది. శ్రీమతి సామ్రాజ్యలక్ష్మి శుభోదయనృత్యంతో సభ ప్రారంభమైంది.

విజయనగరం మహారాణి శ్రీమతి విద్యావతీ దేవిగారు స్వాగతవచనాలు తెలుపుతూ "మహిళాసభ త్రైవార్షిక విడనకపోయినా మహిళలు ఏం చెయ్యగలుగుతారో దానికి నిదర్శనమైంది దన్నారు. పాశ్చాత్య దేశాల్లోవలె మన మహిళోద్యమాలు పెత్రీతలలు చెయ్యకపోవటం శుభోదర్కం. భారత మహిళలు ప్రశాంతంగా భారతజీవితంలో వచ్చి పనిచెయ్యటానికి మనము మహాత్మునికీ, అతను ప్రారంభించిన జాతీయోద్యమానికీ జోహారు లర్పించాలి. కాంగ్రెసు రాజకీయాదర్శాలతో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా మహాత్ముని నాయకత్వాన వారు భారత మహిళలు కాలానుగుణ్యంగా మెలగుకోవాలనీ, ధీరతతోనూ, ఆత్మవిశ్వాసంతోనూ వర్తించాలనే ప్రబోధానికి కారకులన్న మాట మరువలేము."

శ్రీమతి దుర్గాబాయి వాగ్విదితమైన వేదిక సమర్పించి ప్రజాసహకారాన్ని కోరారు.

శ్రీమతి సరోజినీ ప్రసంగం

పిమ్మట శ్రీమతి సరోజినీ దేవి హర్షధ్వానాలమధ్య లేచి ఇల్లా చెప్పింది: శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఈసభ అంటే చాలా శ్రద్ధతీసుకుంటున్నారనీ, ఎందరో గల్లుకు కుతూహలంగా ఉన్నారనీ శ్రీమతి దుర్గాబాయి శక్తివంతంగా దీనికి పని చేస్తోందని వినటానికి చాలా సంతోషమైంది. ఈసభ ముందుబాగా పైకిరావాలి ఇప్పుడు ప్రజల్లో నిస్పృహా అనేమాట వినికిస్తోంది. నిస్పృహ జాతీయానికి కూలం. ఎన్నిసార్లు మనం విఫలులమైనా మనం నెగ్గాలనే పట్టుదలతో పని చెయ్యాలి.

స్త్రీలవిద్యుక్తం

ప్రపంచ చరిత్రలో స్త్రీయే పురుషుడికి విశ్వాసాన్ని పురికొల్పిన ఘట్టాలనేకం వుంటున్నాయి. శ్రీమతి విద్యావతీ రాణీగారు మహాత్ముడు స్త్రీలకు గావించిన సేవను ప్రస్తుతించారు. ఆయన సేవ అద్వితీయమైంది ఇటా, బయటా, సర్వత్రా, స్త్రీపురుషులకలసి, దేశ స్వాతంత్ర్యాన్ని సాధించాలని ఉద్బోధించారు. రాణీగారు మహాత్మునిమాట అంటూన్నపుడు పవిత్రాత్మురాలు చిరతరకీర్తి గడించిన మాతా కస్తూరీబాయి మహాత్ముని మహితత్వానికి కారణంగదా అని భావిస్తున్నాను. మహాత్ముడు ప్రవక్త ఇస్లాంబోధకుడు గావాలని భగవంతుడు శాసించగా, అతడు తడబడ, అతని భార్యయే గదా అతని కార్యరంగమున కుకించినది. ఏదో ఒకకాలంలో స్త్రీపురుషులలో ధీరత్వాన్ని పురికొల్పుతూనే ఉంటుంది.

ఇక మన గృహకల్లోలాలను విస్మరించి అతర్జాతీయ దృష్టితో పనిచెయ్యాలి. స్వేచ్ఛనపొందిన జాతీయత అనేమాట ఆసహ్యం వేస్తోంది. దాన్నిఅల్లా భ్రష్టం కేశారు. స్వేచ్ఛనపొందిన ఏదేశమైనా, ప్రపంచకూటలో సాహచర్యానికి పాటుపడుతుంది. గాని జాతీయతపట్టి అల్లాగున్నా కూర్చోదు అందువల్ల భారతమహిళలుగూడా జీవితాన్ని సమగ్రంగా పరిశీలించి భారత స్వాతంత్ర్యాన్నే గాక, ప్రపంచ స్వాతంత్ర్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. చతుర్విధ స్వాతంత్ర్యాలూ అట్లాంటిక్ మహాబుధిలో మునిగిపోయినయి. పసిఫిక్ సముద్రం నుంచి మూడు స్వాతంత్ర్యాలు మొలకెత్తవచ్చు. అవేమీ గాకుండా విశాలమైన స్వాతంత్ర్య భావాలు భారత స్త్రీలు ఏర్పరచుకోవాలి. మత సమస్యనుగూడా పరిష్కరించాలని మీ మనస్సుల్లో బాగా నాటిపోవాలి

అనంతర శ్రీ చెన్నపురి ఆంధ్ర హరిజన మహాధనా రిన్చిన సమ్మానపత్రాన్ని శ్రీమతి సరోజినీ స్వీకరిస్తూ, వారికంటే తాను భిన్నమైనదానినని యెప్పుడూ అనుకోలేదనీ, హరిజనుని తన సోదరునిగానే భావించానని చెప్పింది.

ఆంధ్రమహిళాధిపతి రఘపున దుర్గాబాయిగారు ఆంధ్రమహిళావిద్యా సమావేశానికి వచ్చినవారందరినీ పుష్పమాలలతో సత్కరించారు. శ్రీ పాణాకా కనకమ్మగారు సత్కారమందిన వారికిరఘపు కృతజ్ఞతను వెల్లడిస్తూ ఈ తీర్తిని శ్రద్ధతో తరించాగు

శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మ, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారలు ఆంధ్రమహిళా సభను అందరూ ప్రోత్సహించగోరుచు భవన నిర్మాణానికి తోడ్పడవలెనని కోరారు.

'చండీదాస్' సంగీత నాటిక ప్రదర్శనము జరిగింది అందు నటించిన సుగుణ లలితలను శ్రీ చావలి నాగేశ్వరరావుగారు రూ 50/- బహుమతుల క్రింద ఇచ్చారు. బుద్ధుని చరిత్రలోని ఒకఘట్టం ప్రదర్శించాక వందేమాతరంతో సభ ముగిసింది.

ఎం. ఎస్. సుబ్బలక్ష్మి—సరోజిని

శ్రీమతి సరోజినీదేవిగారి గౌరవార్థం కల్కి కళాశాలయమునందు నిన్న సాయంకాలం ఎం. ఎస్. సుబ్బలక్ష్మిగారి పాటకచేరీ ఏర్పాటుచేసిరి. సరోజినీదేవి ఆమె పాటను పెచ్చుకుడుబూ "మీ కోకిలకంఠం దేశానికి ఆస్తి. దేశానికి మానవకోటికి సేవచేసే విధానాలనేకం. మీరు రెండింటి సేవచేయగల్గుచున్నారు. మీ గానప్రభావం పేదలసేవ చేయుటకి అనేక వేలు చేకూర్చినదని విని మహాత్ముడు చాల సంతసించెను" అని ప్రశంసించెను.

విందు

హిందూ పత్రికా సంపాదకులు 16 వ తేదీ సాయంత్రం కస్తూరీభవనంలో శ్రీమతి సరోజినీదేవి గౌరవార్థం విందు చేశారు. పత్రికాసంపాదకులూ, పుర ప్రముఖులు కలవరు విచ్చేశారు.

ప్రణాళికలు

శ్రీ రత్నస్వామి ప్రసంగం

చెన్నపురి, జనవరి 17: "ప్లానులవెత్యటంలో సంపదను అభివృద్ధి చెయ్యటమే ప్రధానంగా ఎంచుతున్నారు గాని పంపకం మాటచూడటంలేదు పైగా వ్యక్తి స్వాతంత్ర్యం అడుగంటడం, నియంతృత్వం చెలరేగటం జరుగుతున్నాయి. ఏ ప్రణాళిక వేసినా ఈ రెండులోట్లు లేకుండా ఉండటం అగత్యం" అని ఆర్థికవేత్త విశ్వవిద్యాలయోపాధ్యక్షులు శ్రీ ఎం. రత్నస్వామిగారు "ప్రణాళికలవల్ల కలిగే రాజకీయపరిణామాలు" అనే అంశాన్ని గూర్చి శాంబరం క్రైస్తవకళాశాలలో నిన్న సాయంత్రం మాట్లాడుతూ చెప్పారు. చరిత్ర సహాయాధ్యాపకులు శ్రీ పి. గా రధ్యక్షత వహించారు

తమ ఉపన్యాసములో రత్నస్వామి గారిల్లా చెప్పారు: ఆర్థికాభ్యుదయం చిక్కు సమస్య అయింది. అందుకే ప్లాన్ అనేది ఉండాలి. అయితే దేశపు యొక్క ఆర్థిక సంపదభ్యుదయపు పద్ధతులన్నీ ప్రభుత్వం చేతులో ఉండరాదు బొంబాయి ప్లానుగాని, పీపిల్స్ ప్లానుగాని, మరే ప్లానుగాని దేశసంపదను పెంపొందించటానికే మార్గాలు చూపుచున్నాయి గాని, సామాన్యజనాభ్యుదయానికి అనువయ్యే విధాన పంపకం జరపటానికి మార్గాలు చూపించటంలేదు. అయితే తప్పులుచేసుకుంటూపోదాం అనే బ్రిటిషు పద్ధతిమటుకు వర్జనీయం. కర్మాగారాలను వికేంద్రీకరణం చెయ్యాలి. వ్యక్తి శ్రేయస్సే గీటురాయిగా పెట్టుకొని ప్లానువెయ్యాలి. 20, 30 ఏళ్ళప్లానులకన్న 5, 6 ఏండ్లప్లానులు లాభకరి. ప్రభుత్వం వ్యక్తికోసం ఉన్నదికాని, వ్యక్తిప్రభుత్వం కోసం కాదని గ్రహించాలి."

ఉద్యోగుల మార్పులు

జి. రంగారావు నాయుడుగారు, పశ్చిమగోదావరిజిల్లా విద్యాశాఖాధికారిగా నియమింపబడిరి.

డబ్ల్యు. ఇ. మిడిల్‌టనుగారు, విశాఖపట్నంజిల్లా పోలీసు సూపరింటెండెంటుగా నియమింపబడిరి. అక్కడున్న వైటుగారు మదరాసు పోలీసు డిప్టి కమిషనరుగా (లా, అండు ఆర్డర్సు) నియమింపబడిరి. ఇక్కడున్న ఒ. ఎల్. జరెంగారు పిబ్రవరి 12 నుండి సెలవుపై పోయెదరు. తిరిగి మార్చి 13 నుండి మదరాసు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు జనరలుగా పనిచేయుదురు. అక్కడున్న టి. స జీవపిళ్ళెగారు సెలవు నుండి రాగానే రైల్వేసు డిప్టీ ఇన్‌స్పెక్టరు జనరలు గానుండుదురు.

రా. బ బి ఆర్. సోమయాజులుగారు, సూపరింటెండింగు ఇంజనీరు మార్చి 8 వరకు సెలవుపై పోయారు.

అమెరికా జాతీయసైన్యం

వాషింగటను, జనవరి 16. సైక, నౌకాయుద్ధ ఉత్పత్తి! మనవ్యబలం అధికంగా కావాలసి ఉన్నది కనుక జాతీయ సైన్యనిర్మాణానికి ఒక శాసనం ఏర్పాటు చేయవలసిందని రూజువెల్టు కాంగ్రెసును కోరనున్నాడు.

మదరాసు రేడియో

జనవరి 20 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30, సా॥ 7-15 యం. వి. రంగప్ప (మురళి) మ॥ 2-10; సా॥ 5-30 కే. యస్. విశ్వనాథ శాస్త్రి. మ॥ 2-30 యస్. మిథిల. మ॥ 3-0 రికార్డులు. రా॥ 8-0 టి. బృందా, ముక్తా. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 గీతావళి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యస్. యస్. దుర్గై (ఫిడేలు) సా॥ 6-0 సేలం చెల్లం అయ్యంగారు. రా॥8-0 మదరాసులో వలె. రా॥ 10 0 రికార్డులు

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 18:

వేరుసెనగ: (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవప్పు డిలా ఆఫీసువెల 64-12-0 65-12-0 వేరు సెనగ మానె (ఇంగ్లీసు కాండి 500 పౌను గంది) 1-కి పెద్దరకం170-0-0 ఎక్సుపెల్లర్ (పేల్సులాక్సు కోసం) 175-0-0 176-0-0, కెంకాయమానె 38 పౌనుగల డబ్బా 1-కి స్టాకులేదు. కొబ్బరి కాయలు (పిలేసురకం) 1100-కి 130-0-0: 150-0-0 : కెంకోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనులుగలది 200-0-0. పత్తికొర : కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు, వెండి. నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (చిల్లరధర) 51-8-0 పెట్టాలంగారు తులం 74-0-0. పీసువెండి తులము 100-కి (రెడి) 130 0-0 తులం వెండి 1-కి 1-5 6. పేల్సులాక్సు ప్రత్యేక.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 17

వెండి వ్యాపారం మందంగా సుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు టన్ను 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ 8-8-0

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, జనవరి 17

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు కొరోమాండల్ వప్పు – ఇండియా		
తూర్పుకోస్తా నమకు టన్ను 1 కి నామకం	పౌ. 31-10-0	పౌ. 31-10-0
డిటో పశ్చిమకోస్తా నమకు టన్ను 1 కి నామకం	పౌ. 31-10-0	పౌ. 31-10-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జనవరి 17

న్యూయార్కు దూది : జనవరి Deleted
మార్చి 22 18/ 22 18 మే 22.04 / 22.04 జూలై 21 71 / 21 71 అక్టోబరు 21.06 / 21.06 డిసంబరు 21.03 / 21 03 జనవరి 20 97 / 20.97 మార్చి 20.86 / 20 90 మే 20.70 / 20.79.

మిడ్లింగ్ హాజరు	22.51
మార్చి (గరిష్టధర)	22.23
(కనిష్టధర)	22.09

బొంబాయి వాయిదా ధరలు

నేటిపార్లరంభం వెల	21 78
నిన్న ..	21 74
నేటి ముగింపు వెల	21 71
నిన్న ..	21 79

జనవరి 18 : బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	450 0	449-4
.. మే	458-8	468-8
వెండి హాజరు	129 0	128-10
.. సెటిల్మెంటుబటువాడా	128-15	128-10
బంగారు హాజరు	73-14	73-4
.. సెటిల్మెంటుబటువాడా	73-15	73-4
నవరను	51-0	50-8

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్తమైనవి దొరకు సంస్థ.

చరకాశ్రమము

92, పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు (1) నరసరావుపేట
(2) దేవరకొండపేట, రాజమండ్రి
(3) పోస్టాఫీసు ఎదుట, నరసాపురం
(4) వరంగల్ (5) ఒకిండ్రాదాదు

స్థానిస్టులు:—నీలంగి కంపెనీ, విశాఖపట్నం
కుడుమంచి పాపారావుగారు, అనకాపల్లి.



రవాణా యిబ్బందులవల్ల, ప్రకటించిన రకములన్నియు సప్లయిచెయ్య సాధ్యపడక పోవచ్చును. మావద్ద సరకుండినంతవరకు ఆర్డరులను సరఫరాచేయుటకు సర్వశక్తుల వినియోగించెదము. పేపరు కంట్రోలువల్ల కేటలాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY ◆ CALCUTTA

శ్రీమైలవరం లేటు రెండవ రాజాగారి శిలావిగ్రహ స్థాపిత సహాయార్థమై

శ్రీ బెజవాడ దుర్గా కళామందిరములో

పూర్ణిమా నాట్యమండలివారిచే

20–1–45 శనివారం రా॥ 10 గం॥	21–1–45 ఆదివారం సా॥ 6-30 గం॥
చంద్రగుప్త	రామదాసు

చాణక్యుడు, రామదాస్—శ్రీయుత బళ్లారి రాఘవాచార్యులు.
కబీరు—శ్రీయుత దొడ్డన్నగౌడు (బళ్లారి).
చంద్రగుప్తుడు, పంచాంగం మురా—స్థానం.
అహామకోపా—పి. లచ్చారెడ్డి (అల్లూరు).
ఛాయ—శ్రీమతి పూర్ణిమ. తానీషా—బసవరాజు.
బెల్లంకొండ, పులిపాటి సోదరులు పలిపేటి సుబ్రహ్మణ్యం, కుమారి లలితాదేవి, డాక్టర్ రామశాస్త్రి మొదలైనవారిచే.
రేటు: 6-0 0, 3-8-0, 2-4-0, 1-2-0, 0-9-0.

కె. పి. రావు,
కార్యదర్శి.

బిడ్డలను బొద్దుగా పెంచును సన్‌షైన్ గ్లాక్సో

SUNSHINE Glaxo

ఇండియాలో విస్తృతంగా వ్యాప్తిలో వున్నది
హెచ్. జే. ఫోస్టర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి – కలకత్తా – మద్రాసు – లాహోరు

శిశుసంరక్షణపుస్తకము నిండిన పుస్తకము 4 అణాల స్టాంపులు పంపలెడము. పేరు, అడ్రసు బిడి అక్షరములలో మరువకుండా వ్రాయుడు. హెచ్. జే. ఫోస్టర్ అండ్ కో., లిమిటెడ్., పోస్టుబాక్సు నం. 202, బొంబాయి.

KB
POST BOX No. 185 MADRAS

కరీం బీడీలు

త్రాగువారికి నోటీసు

బీడీలు త్రాగువారికి తెలియజేయునదేమనగా, ది 1–1–1945 నుంచి మేము "క్రొత్తరకపు కె. బి" (New Model K. B.") బీడీలు తయారుచేయుచున్నాము. ఈ బీడీలు కానీకి 3 చొప్పున అమ్మబడును. అసలు కె. బి. బీడీలును వర్తకులవద్ద స్టాకు చేయబడియున్నవి. ఇవి కానీకి రెండు మాత్రమే అమ్మబడును. కాబట్టి పాతబీడీలు కానీకి రెండు చొప్పునను, క్రొత్తబీడీలు కానీకి మూడు చొప్పునను అమ్మబడును.

క్రొత్తవాటికిని పాతవాటికిని భేదము గుర్తించుటకు బీడీలు త్రాగువారు వాటి పైపులను గుర్తించగోరెదము.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.